# బాలలపై అఘాయిత్యాలను అరికట్టాలి

## మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

**సంగారెడ్డి బ్యూరో, మే 28, ప్రభాతవార్త:** బాల్యవివాహాలు, అక్రమ దత్తత, బాలలపై జరిగే అఘాయిత్యాలు అరికట్టాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో మెదక్ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ జిల్లాకు చెందిన 13 సంవత్సరాల బాల సదానం పాపను సిఎఆర్ఎ అనేది కేంద్ర ప్రభుత్వం ద్వారా నియమించబడిన సంస్థ, భారతీయ పిల్లల దత్తతను పర్యవేక్షిస్తుంది. ఈ మార్గదర్శకాలు అనుగుణంగా అమ్మాయిని అధికారికంగా దత్తతకు ఇవ్వడం జరిగింది. ఈ అమ్మాయిని పుదుచ్చేరికి చెందిన దంపతులు దత్తత తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎవరైనా పిల్లలను దత్తత తీసుకోవలంటే జిల్లా బాలల పరిరక్షణ విభాగంవారిని సంప్రదించాలన్నారు. అనంతరం బాల్యవివాహాలు, బాలలపై జరిగే అఘాయిత్యాల ను అరికటండీ అని కరపత్రాలు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా సంక్షేమ అధికారిని హైమావతి ల చేతుల మీదుగా విడుదల చేయ జరిగింది.




మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త


# పారదర్శకంగా ఆర్‌వైసి లబ్ధిదారులను ఎంపిక చేయాలి

## మండల ప్రత్యేక అధికారి స్వప్న

**హత్నూర మే 28 ప్రభాతవార్త :**

రాజీవ్ యువవికాసం లబ్ధిదారుల ఎంపిక సకాలంలో పూర్తి చేయాలని హత్నూర మండల ప్రత్యేక అధికారి జెడ్పి డిప్యూటీ సీఈవో స్వప్న బ్యాంకర్లను సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం హత్నూర మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంబంధిత అధికారుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేయాలని, ఈ పథకం అర్హత గల వారిని ఎంపిక చేయాలని అధికారులు ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2వ తేదీన రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేసే అవకాశం ఉన్నందున హత్నూర మండలంలోని లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా, జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో ఎంపీడీవో శంకర్, ఎం,పీఓ యూసఫ్, బ్యాంకు మేనేజర్లు, ఎస్సీ,బీసీ కార్పొరేషన్ ల ప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

# జిల్లా మహిళలను స్కై వారియర్స్‌గా ప్రధాని గుర్తించడం చాలా ప్రోత్సాహకరంగా ఉంది

## సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి బ్యూరో, మే 28, ప్రభాతవార్త :** జిల్లా మహిళలను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మాన్ కీ బాత్ కార్యక్రమంలో జిల్లా మహిళలను స్కైవారియర్స్ గుర్తించడం చాలా ప్రోత్సాహంగా ఉందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, ఇందిరా మహిళా శక్తి అధికారులతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ ప్రధానమంత్రి ఉపన్యాసంలో సంగారెడ్డి జిల్లా మహిళల గురించి స్కై వారియర్ గా అభివర్ణించడం చాలా గొప్ప విషయం అన్నారు. జిల్లాలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా 33 మంది మహిళలు డ్రైవింగ్ శిక్షణకు దరఖాస్తు చేసుకోగా అందులో 28 మంది మహిళలు డ్రైవింగ్ శిక్షణకు అర్హత సాధించారన్నారు. మహిళా సమాఖ్య సభ్యులు విద్యార్థులకు పాఠశాల తెరవక ముందే ఏకరూప దుస్తుల అందించాలని, ఏకరూప దుస్తుల కోసం క్లాత్ రెడీగా ఉందన్నారు. నమో దీదీ డ్రోన్ పథకం ద్వారా డ్రోన్ ట్రైనింగ్ పూర్తిచేసిన 52 మందినీ స్కై వారియర్స్ గుర్తించబడి అనేక ఉపాధి అవకాశాలు పొందుతున్నారన్నారు. డ్రోన్ శిక్షణ పొందిన మహిళలకు మహిళ గ్రూపుల్లో సబ్సిడీ పైన డ్రోన్ అందించే అవకాశం కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, పిడి, డిఆర్‌డిఏ జ్యోతి, అదనపు డిఆర్‌డిఏ జంగారెడ్డి, అధికారులు,డిఆర్‌డిఏ సిబ్బంది, ఎస్‌హెచ్‌జి గ్రూప్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మోడల్ ప్లానిటేషన్‌కు అధికారులు సన్నద్ధం కావాలి

## సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్



మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

పచ్చని ప్రకృతి అస్తిని భవిష్యత్ తరాలకు అందించే దిశగా జిల్లాలో పండుగ వాతావరణంలో మోడల్ ప్లానిటేషన్ కోసం అధికారులు సన్నద్ధం కావాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ సూచించారు. జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం ఎంపిడిఓలు, పంచాయతీ కార్యదర్శులతో మొక్కలు నాటే కార్యక్రమంపై దిశానిర్దేశం చేసి మాట్లాడారు. జిల్లాలోని పోతారెడ్డిపేట నుంచి హుస్నాబాద్ వరకు దుద్దెడ ఎక్స్ రోడ్డు నుంచి వీరన్నపేట వరకు గల జాతీయ రహదారికి ఇరువైపుల మొక్కలు నాటే పనులు ప్రారంభించాలన్నారు. జిల్లాలో అన్ని గ్రామాలలో ప్రతి రోజు గుంతలు తీసి పనులు జూన్ 5లోగా పూర్తి చేసి వనమహోత్సవ కార్యక్రమాన్ని జిల్లాలో ఘనంగా ప్రారంభించుకుందామన్నారు. జిల్లాలో ఇప్పటికే వర్షాలు బాగా పడుతున్నాయని తెలిపారు. విద్యుత్ ఫోల్స్,విద్యుత్ వైర్ల కింద మొక్కలు నాటకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పెద్దగా పెరిగే మర్రి, రావి, చింత,వేప గుల్మార్గ్ లాంటి మొక్కలు మొదటి వరసలో చిన్నగా పెరిగే మొక్కలు రెండో వరుసలో నాటేలా చూసుకోవాలన్నారు. రోడ్డు మార్గంలో రకరకాల మొక్కలు కాకుండా ఒకే విధమైన పెద్ద మొక్కలు నాటేలా చూడాలన్నారు. వనమహోత్స కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి మండలానికి ఒక ప్రత్యేక అధికారిని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.వనమహోత్సవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యమై విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి జయదేవ్ ఆర్యా, జాతీయ రహదారి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోటీపడి విధులు నిర్వహించి అవార్డులు పొందాలి

## సిపి అనురాధ

**సిద్దిపేట రూరల్, మే 28,ప్రభాతవార్త :** జిల్లాలోని పోలీసుశాఖలో ప్రతిభ కనబరిచే సిబ్బందిని, అధికారులను గుర్తించి ప్రతి నెల రివార్డులు, అవార్డులు అందజేయడం జరుగుతుందని సీపీ డాక్టర్ అనురాధ అన్నారు. సీపీ కార్యాలయంలో బుధవారం జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలో విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన అధికారులకు,సిబ్బందికి ప్రోత్సహకాలు అందించారు. అలాగే గౌరారం పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్ రామకృష్ణ, గౌతమ్‌లు సమయ స్ఫూర్తితో వ్యవహారించి ఇద్దరు వ్యక్తులను పట్టుకొని తుపాకి, రౌండ్స్ రికవరి కేసులో సీపీ ప్రత్యేకంగా అభినందించి అప్రిసియేషన్ సర్టిఫికెట్, నగదు రివార్డు అందజేశారు. అలాగే సీపీ కార్యాలయం పరిధిలో ఫంక్షనల్ వర్టికల్ వారీగా విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బంది 31 మందికి రివార్డ్సు అందజేసి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ప్రజల కోసం అంకితభావంతో విధులు నిర్వహించి ఎల్లవేళలా సేవలు అందించడానికి అందుబాటులో ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ ఫంక్షనల్ వారిగా పోటీపడి విధులు నిర్వహించి రివార్డులు, అవార్డులు పొందాలన్నారు. కష్టపడి పనిచేసే వారికి పోలీసుశాఖలో తప్పకుండా గుర్తింపు లభిస్తుందన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది మరింత బాధ్యతాయుతంగా ప్రజలకు సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ డిసిపి సుభాష్‌చంద్రబోష్, ఎసిపిలు రవీందర్‌రెడ్డి, నర్సింలు, సదానందం తదితరులు పాల్గొన్నారు.



సీపీ నుంచి రివార్డు అందుకుంటున్న ఎస్‌ఐ అపూర్వరెడ్డి

# ప్రభుత్వం నిర్ధారించిన నమూనాలో ఇళ్లు నిర్మించాలి

## మెదక్ జిల్లా కలెక్టర్ల రాహుల్‌రాజ్

**సంగారెడ్డి బ్యూరో, మే 28, ప్రభాతవార్త :**

ప్రభుత్వం నిర్ధారించిన ఇందిరమ్మ ఇంటి నమూనా ప్రకారం లబ్ధిదారులు ఇంటిని నిర్మించుకోవాల్సి ఉంటుందని మెదక్‌జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. బుధవారం తూప్రాన్‌పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న మోడల్ హౌస్ నిర్మాణ పనులను పరిశీలించారు.ఇంటి లోపల డిజైన్, సౌకర్యాలపై అధికారులకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు ప్రతీకగా రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో ప్రతి మండల కేంద్రంలో ఒక నమూనా ఇందిరమ్మ ఇంటినిర్మాణాన్ని చేపట్టి పూర్తి దశలో ఉన్నాయని జిల్లా గృహ నిర్మాణశాఖ అధికారులు ఇళ్ల నిర్మాణాలు వెంటనే ప్రారంభించేలా చర్యలు చేపడుతున్నారు. ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఈ మోడల్ హౌస్‌ను సందర్శించేలా చర్యలు తీసుకోవాలని, గృహ నిర్మాణ శాఖ పిడి మాణిక్యంకు ఆదేశించారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి రూ. 5 లక్షలు పూర్తి సబ్సిడీతో అందిస్తుందని, మంజూరైన లబ్ధిదారులు త్వరగా ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకుంటే బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ మాణిక్యం సంబంధిత ఎంపీడీవో ఇతర అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

### చెరువుల సుందరీకరణకు ప్రతిపాదనలు...

**రామాయంపేట మున్సిపాలిటీ, మే 28, ప్రభాతవార్త :**

బుధవారం రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ విస్తృతంగా పరిటించారు. ముందుగా తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. జూన్ 3 నుంచి భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహణ ప్రణాళికలు సంబంధించిన వివరాలను తహసీల్దార్ రజనికుమారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిద్దిపేటరోడ్‌లోగల మల్లె చెరువు సుందరీకరణ పనులు, వాటిపై ఇరిగేషన్, మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మల్లెచెరువు పర్యాటక ప్రాంతంగా సుందరీకరణలో భాగంగా ప్రతిపాదనలు సిద్ధం చేసి, సుందరీకరణలో గ్రీనరీ, ఫౌంటెన్, సీసీరోడ్డు, ప్లాంటేషన్, సిటింగ్ ఏరియా, గార్డెన్, పార్కింగ్ స్థలాలు సంబంధిత వివరాలను ప్రజలు ఆహ్లాదంగా గడిపేందుకు నూతన హంగులతో చెరువులను సుందరీకరణ ప్రతిపాదన సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ శ్రీనివాస్, తహసీల్దార్ రజని, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్‌వైసి లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలి

## రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లిస్ట్ తయారు చేయాలి.. టెలికాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి మున్సిపాలిటీ మే 28, ప్రభాతవార్త :**

జిల్లాలో వివిధ సంక్షేమ కార్యక్రమాల పురోగతిపై అదనపు కలెక్టర్లు, గృహ నిర్మాణ, నీటిపారుదల, మున్సిపల్, మండల అభివృద్ధి అధికారులతో బుధవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక పూర్తిచేయాలని, ఈ పథకం అర్హతగల వారిని ఎంపిక చేయాలని అధికారులు ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2వ తేదీన రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేసే నేపథ్యంలో జిల్లాలో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా, నిజాయితీగా నిర్వహించాలని తెలిపారు.రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల లిస్ట్ ఫైనల్ చేసి బ్యాంకర్లకు పంపిణీ చేసి, బ్యాంకర్ల నుంచి అధికారులు లిస్ట్ తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో ఎలాంటి ఇసుక కొరత లేదని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఉచితంగా ఇసుకనందిస్తున్నామని తెలిపారు. రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల జాబితా త్వరగా అందించాలని అధికారులను ఆదేశించారు. ముందుగానే ఋతుపవనాలు రావడంవల్ల వర్షాలతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ధాన్యాన్ని చివరి గింజవరకు కొనాలని, తాగునీరు విద్యుత్ సమస్యలు రాకుండా చర్యలుతీసుకోవాలని అధికారులకు తెలిపారు. టెలి కాన్ఫరెన్స్‌లో రెవెన్యూ, గృహ నిర్మాణ, నీటిపారుదల, మున్సిపల్, మండల అభివృద్ధి అధికారులు, పాల్గొన్నారు.

### జిల్లాలో వేగంగా ధాన్యం కొనుగోళ్లు...

**సంగారెడ్డి బ్యూరో మే 28, ప్రభాతవార్త :**

రబీసీజన్‌కు ధాన్యం సేకరణ అతివేగంగా జరుగుతుందని, ముగింపు దశలో కొనుగోలు కేంద్రాలు ఉన్నాయని, గతంకంటే జిల్లాలో రైతులకు వేగంగా చెల్లింపులు జరిగాయనీ,అదనంగా సన్నాళ్లకు బోనస్ కూడా వర్తింపజేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గత 2022-23 సంవత్సరంలో ఈ రోజు 285 2023 నాటికి రబి సీజన్లో 78824.660 మెట్రిక్ టన్నుల దాన్యం సేకరించగా, రూ.129 కోట్ల చెల్లింపులు జరిగాయని, అందులో 12,913 మంది రైతులకు ప్రయోజనం చేకూరిందన్నారు.అలాగే 2023 24 సంవత్సరంలో ఈరోజు 285 2024 నాటికి 10,0542.720 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించగా, 126 కోట్ల రూపాయలు చెల్లింపులు జరిగాయన్నారు. ఆ సంవత్సరంలో 14,776 మంది రైతులకు ప్రయోజనం చేకూరిందని తెలిపారు. ఈ సంవత్సరం లో గతం కంటే భిన్నంగా ఎక్కువ కొనుగోలు ఎక్కువ చెల్లింపులు అదనంగా సన్నాలకు బోనస్ అందించడం జరిగిందని 2024 2025 సంవత్సరం 2852025 వ తేదీ నాటికి జిల్లాలో 12,1472.080 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి 237 కోట్ల రూపాయలు రైతులకు చెల్లింపులు జరిగాయన్నారు. అదనంగా సన్నాలకు బోనస్ గా 1.72 కోట్ల రూపాయలను వెచ్చించడం జరిగిందని తెలిపారు.19,166 మంది రైతులకు లబ్ది చేకూరిందని ఎప్పటి వరకు ఇది జిల్లాలో అత్యధికం అని అన్నారు. గతం కంటే జిల్లాలో అత్యధిక ధాన్యం సేకరణ, రైతులకు చెల్లింపులు జరిగాయని, గత ప్రభుత్వంలో సన్నాలకు బోనస్ ఇవ్వలేదు.. ఇప్పుడు బోనస్ కూడా వెచ్చించారని ఇది రైతులకు శుభప్రదమని తెలిపారు.

### సర్వే నంబర్ 1000 భూమిని పరిశీలించిన లోకాయుక్త డైరెక్టర్

**అమీన్‌పూర్, మే 28 ప్రభాతవార్త :** అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్ 1000 ప్రభుత్వ భూముల అక్రమాలపై హ్యూమన్ రైట్స్ అండ్ ప్రొడక్షన్ సెల్ ట్రస్ట్(హెచ్‌ఆర్ సిపిసి) ఫిర్యాదు మేరకు బుధవారం లోకాయుక్త డైరెక్టర్ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ డాక్టర్ టి.వెంకట్‌రావు 1000 సర్వే నెంబర్ భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వెంకటేష్, ఆర్ఐ రఘునాథరెడ్డి భూమికి సంబంధించిన వివరాలను వెంకట్‌రావుకు తెలియజేశారు. హెచ్‌ఆర్‌సిపిసి ట్రస్ట్ తరఫున అడ్వకేట్ ఇంద్రజ హాజరై న్యాయపరమైన పరిశీలనకు తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ విచారణ ద్వారా భూమిని అక్రమ స్థాయిని అంచనా వేయడం, రక్షణకు తగిన చర్యలు తీసుకోవడం లక్ష్యంగా పనిచేస్తామని,ఈ పరిశీలనలో నిర్ధారించిన ఫలితాల ఆధారంగానే తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉందని వెంకట్ రావు తెలియజేశారు.



భూమిని పరిశీలిస్తున్న డాక్టర్ టి వెంకట్‌రావు, తహసీల్దార్ వెంకటేష్

# హత్నూరలో 'బెట్టింగ్ ఫామ్‌హౌస్'

## ముఠా అరెస్టుతో వెలుగు చూసిన రహస్య కార్యకలాపాలు

**హత్నూర, మే 28, ప్రభాతవార్త :** మండలంలో క్రికెట్ ఆన్‌లైన్ బెట్టింగ్ ముఠాను పోలీసులు అరెస్టు చేయడంతో ఈ విషయం హత్నూర మండలంలో తీవ్ర చర్చనీయంగా మారింది. పట్టణాలకే పరిమితమైన ఈ సంస్కృతి గ్రామాలకూ వ్యాపించడంతో దీనిపై చర్చలు జరుగుతున్నాయి. సంగారెడ్డి మెదక్, కామారెడ్డి, హైదరాబాద్, సంగారెడ్డి జిల్లాలకు చెందిన వ్యక్తులు హత్నూర మండలం మల్కాపూర్ సమీపంలోని బి.ఎస్.ఆర్ గార్డెన్ ఫామ్హౌస్ పై పోలీసులచేసిన దాడులలో 9 మంది వ్యక్తులు పట్టుబడడంతోపాటు ఐదు కార్లు 13 సెల్‌ఫోన్లు ఒక ల్యాప్‌టాప్, ఒక ఎల్‌ఈడి టీవీని పోలీసులు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ చేశారు. విఎస్‌ఆర్‌ను ఇప్పటివరకు ఫామ్ హౌస్ గా పరిగణించిన ప్రజలు, పోలీసుల దాడులలో వెలుగు చూసిన నిజాల అనంతరం ఇందులో ఇలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతాయా అంటూ కొందరు ముక్కున వేలుచుకుంటున్నారు. బయటకు చెప్పేది ఒకటి లోపల జరిగేది ఒకటి అనే రకంగా ఇక్కడి పరిస్థితులు మారాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ఫామ్‌హౌస్ గ్రామానికి దూరంగా ఉండటంతో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఆస్కారంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. బెట్టింగుల తోపాటు జూదం వంటి ఆటలుకూడా నిర్వహిస్తున్నట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు . ఇక్కడ ఏర్పాటుచేసిన కాటేజీలోని గదులు పట్టణ ప్రాంతాలకు చెందినవారు బుకింగ్లు చేసుకొని గడుపుతారని స్థానికులు తెలిపారు. కాటేజీ గదులు స్థానికులు కాకుండా స్థానికేతరులకు మాత్రమే కేటాయిస్తుంటారని స్థానికులు ఆరోపిస్తున్నారు.గతంలో ఇదే ఫామ్‌హౌస్ సమీపంలో గంజాయి అమ్ముతుండగా ఇద్దరిని పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు. పోలీసులు కానీ ఇతర వ్యక్తులు కానీ ఫామ్ హౌస్ లోపలికి వచ్చే విషయాలను వెంబడే తెలుసుకునేందుకు ప్రవేశ ద్వారం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంతో కొత్త వ్యక్తులు రావడాన్ని, గమనిస్తే లోపల ఉన్నవారు అప్రమత్తమయ్యేవారని పోలీసులు తెలిపారు.ఇక్కడ ఆన్‌లైన్ బెట్టింగ్ వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించుకోవడానికి అనుకూలంగా ఉండడంతో ఇతర జిల్లాలవారు ఇక్కడికి వచ్చి బెట్టింగులలో పాల్గొంటున్నా రని స్థానికులు ఆరోపిస్తున్నారు. సోమవారం రాత్రి ఎస్‌ఓటి పోలీసులు చాకచక్యంగా సీసీకెమెరాలలో పడకుండా ఆకస్మిక దాడులు నిర్వహించడంతో, ఫామ్‌హౌస్ యజమాని కాసాల(దౌల్తాబాద్) గ్రామానికి చెందిన శ్రీనివాస్‌రెడ్డితోపాటు 8 మంది పట్టుబడ్డారు.భారత దేశం, పాకిస్తాన్ యుద్ధం విరామం అనంతరం, రెండవసారి ప్రారంభమైన ఐపీఎల్ 2025 క్రికెట్ మ్యాచ్‌లకు సంబంధించి ఇక్కడి నుండే బెట్టింగులు నిర్వహించినట్లు పోలీసులు గుర్తించారు. మండలంలోని మరికొన్ని ఫామ్ హౌస్ లలో ప్రతిఆదివారం కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు పోలీసుల దృష్టికి రావడంతో నిఘా పెంచారు.





మల్కాపూర్ సమీపంలోని విఎస్‌ఆర్ ఫామ్ హౌస్ ప్రవేశద్వారం, పోలీసులు స్వాధీనం చేసుకున్న కార్లు





మాట్లాడుతున్న సీపీ డాక్టర్ అనురాధ

# గంజాయి రహిత జిల్లాగా సిద్దిపేటను తీర్చిదిద్దాలి

## సిపి డాక్టర్ అనురాధ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై మరింత నిఘా పెంచి గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని సీపీ డాక్టర్ అనురాధ పోలీసు అధికారులకు సూచించారు. సీపీ కార్యాలయంలో బుధవారం పెండింగ్ కేసులపై పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రో యాక్టివ్ పోలీస్ సింగ్‌పై దృష్టిసారించి నేరాలను తగ్గించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. బక్రీద్ సందర్భంగా జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులలో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది ద్విచక్ర వాహనం నడిపే సమయంలో హెల్మెట్ విధిగా ధరించాలన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ వైర్ పెండింగ్ కేసులలో నిందితులను పట్టుకోవాలని ఆదేశించారు. పగలు,రాత్రి జరిగే దొంగతనాలపై పాత నేరస్తులపై నిఘా ఉంచి కేసులనుచేధించాలన్నారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. సిటీజన్ ఫీడ్ బ్యాక్‌పై మరింత దృష్టి సారించాలన్నారు. మీసేవ ద్వారా వచ్చే దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. డయల్ 100 కాల్స్‌పై నిర్లక్ష్యం చేయొద్దన్నారు. రాబోయే వనమహోత్సవంలో ప్రతి పోలీసు స్టేషన్‌లో మొక్కలు నాటాలన్నారు. జూన్ 14న జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున గుర్తించిన కేసులు అన్ని పరిష్కరించాలన్నారు.సమావేశంలో ఎఆర్ అడిషనల్ డిసిపి సుభాష్ చంద్రబోస్, ఎసిపిలు రవీందర్‌రెడ్డి, నర్సయ్య, సదానందం, సుమన్ కుమార్, రవీందర్,శ్రీనివాస్, సీఐ. ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# హరీష్‌రావుకు ఆహ్వాన పత్రిక అందజేత



హరీష్‌రావుకు ఆహ్వానపత్రిక అందజేస్తున్న ముదిరాజ్ సంఘం నేతలు

**మర్కూక్, మే 28 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీపెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ ఆహ్వాన పత్రికను బుధవారం మాజీ మంత్రి హరీష్‌రావుకు ముదిరాజ్ సంఘం నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 31వ తేదీ శనివారం నుండి జూన్ 3వ తేదీ మంగళవారం వరకు శ్రీ పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు, గ్రామ దేవతలకు బోనాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రతిష్ట మహోత్సవానికి తప్పకుండా హాజరవుతానని హరీష్‌రావు తెలిపినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు బోయిని స్వామి, సిహెచ్.స్వామి, బాల్‌చంద్రం, మల్లేశం, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్ట ఆహ్వాన పత్రిక డిఎస్పికి అందజేత





డీఎస్పీకి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న రమణగౌడ్

**శివ్వంపేట, మే 28(ప్రభాతవార్త) :** మండలంలోని గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీగురు పీఠంలో ప్రతిష్టిస్తున్న దత్తాత్రేయ, సాయిబాబా విగ్రహాల ప్రతిష్ట మహోత్సవానికి రావాలని తూప్రాన్ డీఎస్పీ నరేందర్‌గౌడ్, సీఐ రంగాకృష్ణలకు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రమణ గౌడ్ ఆహ్వానపత్రిక అందజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు నాగేశ్వర రావు, మాజీ సర్పంచ్ కన్నారం దుర్గేష్, జగన్, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలనకు చర్యలు తీసుకుంటాం

## జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి

**అక్కన్నపేట, మే 27, ప్రభాతవార్త :** డ్రగ్స్ నిర్మూలనకు ప్రభుత్వం తరుపున తీసుకోవాల్సి న చర్యలు తీసుకుంటామని సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి అన్నారు. బుధవారం అక్కన్నపేటలో డ్రగ్స్ నిర్మూలన ముగింపు పోరుయాత్రకు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. డ్రగ్స్ నిర్మూళన కోసం హుస్నాబాద్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 21వ తేదీ నుండి నేటి వరకు ఎర్రటి ఎండను సైతం లెక్క చేయకుండా గ్రామాలలో ర్యాలీలు చేసి యువత, మహిళలు, ప్రజలకు అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు . ప్రస్తుత సమాజంలో యువత మత్తుకు బానిసై జీవితాలు నాషనం చేసుకుంటున్నారని డ్రగ్స్ నిర్మూలనకు ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సి అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. పిల్లల, యువకుల తల్లి తండ్రులు వారి పిల్లలను ఎప్పటికప్పుడు గమనిస్తూ వారు పక్కదారి పట్టకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మెన్ కంది తిరుపతిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి, సిడిపివో జయశ్రీ, ఎంపిడివో జయరాంనాయక్, ఎంపివో శ్రీనివాస్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అశ్విని, జేఏసి నియోజకవర్గ చైర్మెన్ కవ్వ లక్ష్మారెడ్డి, కోఆర్డినేటర్లు మేకల వీరన్న యాదవ్, సారయ్య, చేప్యాల ప్రకాష్ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న కేడం లింగమూర్తి

## మారుతినగర్ నూతన కమిటీని అభినంధించిన దూసరి



గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య,శ్రీనివాస్‌గౌడ్ దంపతులను సన్మానిస్తున్న మారుతినగర్ బస్తీ నూతన కమిటీ అధ్యక్షుడు సురేష్‌గౌడ్

హైదరాబాద్, మే 28 ప్రభాతవార్త

గోల్నాక డివిజన్ పరిధిలోని మారుతినగర్ కాలనీ నూతన కమిటీని స్థానిక కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్ అభినందించారు. నూతన కమిటీ ఏర్పాడిన సందర్భంగా బుధవారం కార్పొరేటర్‌ను కమిటీ నేతలు కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ దంపతులను శాలువతో సత్కరించారు. అనంతరం నూతన కమిటీ అధ్యక్షుడు సురేష్‌గౌడ్, ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి నవకాంత్, కోశాధికారి సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ కె.గణేష్‌లను కార్పొరేటర్ శాలువతో సత్కరించి మారుతినగర్ కాలనీ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.

## స్వాతంత్య్ర సమరయోధుడు వీర్‌సావర్కర్ జయంతి



వీరసావర్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పిస్తున్న బిజెపి నాయకులు గోవింద్‌రాఠి

**గన్‌ఫౌండ్రి,మే 28ప్రభాతవార్త:** స్వాతంత్య్ర సమరయోధుడు వీర సావర్కర్ జయంతిన్ని పురస్కరించుకుని కాచిగూడ చౌరస్తాలో ఉన్న వీరసావర్కర్ విగ్రహానికి భారతీయ జనతా పార్టీ నాయకులు గోవింద్ నారాయణ రాఠి,గౌతమ్‌జీ,కన్నె ఉమా రమేష్ యాదవ్, శైలేందర్‌యాదవ్,కిషన్‌యాదవ్,రాజు,విజయ్‌కుమార్,ప్రకాష్,జి.రమేష్‌లు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

-వీర్ సావర్కర్ విగ్రహానికి స్వాతంత్ర సమరయోధుడు వీరసావర్కర్ విగ్రహానికి తెలంగాణ భజరంగ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్. లక్ష్మన్‌రావుగుప్త పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో భజరంగ్‌సేనా ప్రతినిధులు తరణ్‌జీత్‌సింగ్, రవీందర్, గోపాల్,మల్లన్న తదితరులు పాల్గొన్నారు

## వాటర్ పైప్‌లైన్ పనులు పర్యవేక్షించిన కార్పొరేటర్



వాటర్ వర్క్స్ అధికారులతో చర్చిస్తున్న అమృత

**హైదరాబాద్, మే 28 ప్రభాతవార్త:** నల్లకుంట డివిజన్‌లో వాటర్ ఫైప్‌లైన్ ఎక్కడ వేస్తే ప్రజలకు ఎక్కువగా ఉపయోగం ఉంటుందో అనే అంశంపై బుధవారం డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ అమృత, బిజెపి హైదరాబాద్ జిల్లా మాజీ అధ్యక్షుడు డా.ఎన్.గౌతంరావు, వాటర్ వర్క్స్ అధికారులు కలిసి పర్యవేక్షించడం జరిగింది. చివరికి డివిజన్‌లోని మయూరి లైన్ వద్ద వాటర్ ఫైప్‌లైన్ వేయడానికి తనిఖీ కూడా చేశారు. అనంతరం వారు వాటర్ వర్క్స్ ఎండితో చర్చించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ప్రశాంత్‌కుమార్‌జోషి, అంబర్‌పేట కన్వీనర్ శ్యాం రాజ్, వాటర్ వర్క్స్ అధికారులు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుండిగల్ మున్సిపాలిటీని అన్ని రంగాలలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్




దుండిగల్, మే 28, ప్రభాతవార్త

దుండిగల్ మున్సిపాలిటీని అన్ని రంగాలలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. బుధవారం దుండిగల్ మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాలలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని గండి మైసమ్మ మియాపూర్, బహదూర్‌పల్లి కొంపల్లి రోడ్డు విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అన్నారు. అదేవిధంగా మల్లంపేట్ రోడ్డు విస్తరణ పనుల్లో అడ్డంకిగా ఉన్న విద్యుత్ స్తంభాల మార్పు వంటి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, తద్వారా ట్రాఫిక్ రద్దీని తగ్గించవచ్చన్నారు. అదే విధంగా మున్సిపాలిటీ పరిధిలోని అన్నీ వార్డులలో మిగిలిపోయిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి దుండిగల్ మున్సిపాలిటీని ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా అభివృద్ధి పరచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్, ట్రాఫిక్ ఏసిపి గిరి ప్రసాద్, ఎమ్మార్వో మతిన్, ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్, వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హరిత యోగ చెట్లు నాటే కార్యక్రమం




హరిత యోగ చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించిన దృశ్యం

హైదరాబాద్ మే 28 ప్రభాతవార్త:

హరిత యోగ చెట్లు నాటే కార్యక్రమంలో భాగంగా జరిగిన కార్యక్రమంలో హిమాయత్‌నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్యావరణ సమతుల్యం, పరిరక్షణ తదితర అంశాలపై విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఫార్మసిస్ట్ డాక్టర్ నిరంజన్‌రెడ్డి, యోగా ట్రైనర్ రామ వెంకటలక్ష్మి, ఎస్.భవానీ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచే భాష సాహిత్యం పట్ల అభిరుచి కల్గించాలి

**-శాంతా బయోటెక్నిక్స్ అధినేత పద్మభూషణ్ డా. కె.ఐ.వరప్రసాదరెడ్డి**

**రవీంద్రభారతి, మే 28 ప్రభాతవార్త :** తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠశాల స్థాయినుంచే భాష, సాహిత్యంపట్ల అభిరుచి కలిగించి ఆ దిశలో ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని శాంతా బయోటెక్నిక్స్, శాంతా వసంతా ట్రస్టు అధినేత పద్మభూషణ్ డా. కె.ఐ.వరప్రసాదరెడ్డి అన్నారు. ప్రతీ ఒక్కరికి చిన్నతనంలో తల్లి చెప్పిన కథలు తదనంతర జీవితంలో ఎంతో ప్రభావం కలిగిస్తాయని, బాల్యదశలో భాషపైన అభిమానం, సాహిత్యాభిరుచి పెంపొందిస్తే భవిష్యత్తులో ఉత్తమ రచయితలు, ఉత్తమ పౌరులుగా తయారయ్యేందుకు అవకాశాలు మెండుగా ఉంటాయని స్పష్టం చేశారు. డా. కె.వి.రమణాచారి బాలసాహిత్యం ఎంతో వైవిధ్యభరితంగా విస్తరించిందో మనందరికీ తెలుసని, మన తెలుగులో బాలసాహిత్యంలో వైవిధ్య రచనలను అందించలేకున్నామని, బాలసాహిత్య రచయితలుగా మనం దీనిగురించి ప్రశ్నించుకోవాల్సి ఉందని, కొన్ని మూసరచనలకే పరిమితం కాకుండా ఇలాంటి సమావేశాల ద్వారా స్ఫూర్తిని అందించాల్సిన అవసరముందని తన సందేశంలో పేర్కొన్నారు. తెలంగాణ సారస్వత పరిషత్తు, శాంతా వసంతా ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో బొగ్గులకుంట తిలక్‌రోడ్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాంగణం డా. దేవులపల్లి రామానుజరావు కళావేదికలో కోడూరు శాంతమ్మ స్మారక బాలసాహిత్య సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. అత్యుత్తమ రచనలతో బాలసాహిత్యానికి పునాదులు వేస్తున్న రచయితలు అలనాటి చందమామ నుండి నేటి బాలల పత్రికలలో రచనలు ప్రచురిస్తున్న సీనియర్ బాల సాహితీవేత్తలు, విద్యార్థులకు భాష, సాహిత్యం పట్ల అభిరుచి కలిగించి వారి రచనలను వెలుగులోకి తెచ్చేందుకు కృషిచేస్తున్న ఉపాధ్యాయులతో అధికసంఖ్యలో పాల్గొన్నారు. సారస్వత పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి సభాధ్యక్షతన రోజంతా జరిగిన ఈ సమ్మేళనంలో ఉభయ తెలుగురాష్ట్రాల నుండి 150మంది ప్రతినిధులు, 65మంది వక్తలు పాల్గొన్నారు. బాలసాహిత్యంలో నూతనత్వ అవశ్యకత, పాఠశాలల్లో బాలసాహిత్యం–ఉపాధ్యాయులు, బాలసాహిత్య వికాసం రచయిత్రుల కృషి, బాలసాహిత్యం విస్తృతి మొదలైన అంశాలతోపాటు సదస్సుల్లో మారుతున్న కాలానుగుణంగా బాలసాహిత్యంలో రావాల్సిన మార్పులపై సుదీర్ఘ చర్చ జరిపారు. సమ్మేళన సమాపనోత్సవానికి శాంతా వసంతా ట్రస్టు అధినేత పద్మభూషణ్ డా. కె.ఐ.వరప్రసాదరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై బాలసాహిత్యరంగంలో విశేషసేవలు అందిస్తున్న ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన బాలసాహితీవేత్తలు, ఉపాధ్యాయులను రెండున్నవేల నగదు, శాలువా, జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జె.చెన్నయ్య స్వాగతోపన్యాసం కావించగా బాలసాహితీవేత్తలు జి.అశోక్, డా. పత్తిపాక మోహన్, డా. వి.ఆర్.శర్మ, చొక్కాపు వెంకటరమణ, డా. నీరజ, చంద్రశేఖర ఆజాద్ తదితరులు పాల్గొని మాట్లాడారు.

## అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం : ఆరెకపూడి గాంధీ

**వివేకానంద నగర్ కాలనీ, మే 28, ప్రభాతవార్త :** అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఆరెకపూడి గాంధీ అన్నారు. బుధవవారం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ గేట్ నెంబర్ 2, వివేకానంద నగర్ కాలనీ, కమల ప్రసన్న నగర్, మాధవరం నగర్ కాలనీ, వడ్డేపల్లి ఎన్‌క్లేవ్ నుండి మాధవరం నగర్ కాలనీ అప్రోచ్ రోడ్డు, రిక్షా పుల్లార్స్ కాలనీలలో రూ. 1 కోటి 37 లక్షల 55 వేల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, శేరిలింగంపల్లి నియోజకవర్గం, కాలనీల అభివృద్దే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని అన్నారు. కాలనీ వాసులకు ఉపశమనం లభించేల మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తున్నామని గాంధీ అన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని తెలియచేసారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని అన్నారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఆరెకపూడి గాంధీ

## అంబర్‌పేటను ఆదర్శమైన సెగ్మెంట్‌గా తీర్చిదిద్దుతా : ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్.

హైదరాబాద్, మే 28 ప్రభాతవార్త

అంబర్ పేట నియోజకవర్గాన్ని తెలంగాణ రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. బుధవారం నల్లకుంట డివిజన్ నరసింహ బస్తి లో రూ.40 లక్షలతో నూతన సిసి రోడ్డు, రూ 5 లక్షల తో మంచినీటి ఫైప్లైన్ పనులను స్థానిక కార్పొరేటర్ వై. అమృతతో కలిసి ప్రారంభించారు.. అనంతరం ఎమ్మెల్యే కాలేరు బస్తిలోని గల్లి గల్లి తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబర్‌పేట నియోజకవర్గంలో మంజూరైన పనులను దశలవారిగా ప్రారంభిస్తామన్నారు. నల్లకుంట డివిజన్ పరిధిలో న్యూనల్లకుంట,బ్రహ్మణ హాస్టల్, బాయమ్మగల్లి నుంచి తిలక్‌నగర్ రోడ్డు వరకు 1.40కోట్లతో సిసి రోడ్డుకు పనులు ఆమోదం తెలపడం జరిగిందన్నారు. త్వరలో ఈ పనులను ప్రారంభించి నల్లకుంట డివిజన్‌లోని ప్రధాన రోడ్డు మొత్తం సిసి రోడ్డుతో ఆధునీకరిస్తామన్నారు. అభివృద్ధి పనుల్లో అధికారులు నిర్లక్ష్యం వహించొద్దని, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. సదర్ కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించి అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు డిప్యూటీ జనరల్ మేనేజర్ విష్ణువర్ధన్ రావు, అసిస్టెంట్ ఇంజనీర్ రోహిత్, జిహెచ్ఎంసి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రవీణ్, ఏఈ ప్రశాంత్, వర్క్ ఇన్ స్పెక్టర్ నరేందర్,బిజెపి నాయకులు ఎం. మధుసూదన్ యాదవ్, ప్రశాంత్ జోష్, కేజె బాబు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, నరసింహ బస్తి అధ్యక్షుడు ఎం.భూపతినాథ్, మేడి ప్రసాద్,బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



నల్లకుంట,నరసింహబస్తీలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, చిత్రంలో కార్పొరేటర్ వై.అమృత తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి జితన్ రామ్ మాన్‌జీతో పద్మశ్రీ నర్ర రవికుమార్, డిక్కీ బృందం బేటీ

**సంజీవరెడ్డి నగర్,మే 28 ప్రభాతవార్త:** దళిత్ ఇండియా కామర్స్ అండ్ ఇండస్ట్రీ (డిక్కి) తెలంగాణ శాఖ బృందం, కేంద్ర సూక్ష్మ చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి జితన్ రామ్ మాన్‌జీ హైదరాబాద్‌లోని తెలంగాణ టూరిజం ప్లాజాలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో ఎస్సీ,ఎస్టీ ఔత్సాహికులు ఎదుర్కొంటున్న క్రీలక విధానాలు, అవరోధాలు, అవకాశాలపై చర్చించారు. ముఖ్యంగా చర్చించబడిన అంశాలు క్రెడిట్ లింక్డ్‌కేపిటల్ సబ్సిడి స్కీమ్ సీఎల్‌సీఎస్ఎస్, పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్ పాలజీ అమలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, రుణ సౌకర్యాలు, దళితులకు సులభంగా అందుబాటులోకి తేవాలన్నారు. కేంద్ర స్థాయి కొనుగోలు,విధానాల్లో దళితుల భాగస్వామ్యాన్ని పెంపొందించాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి జితన్ రామ్ మాన్‌జీ మాట్లాడుతూ దళితులు కేవలం ఉద్యోగం కోసం కాకుండా సంపదను సృష్టించే వ్యాపార వేత్తలుగా ఎదగాలన్నారు. దళితులకు అనుకూలమైన పారిశ్రామిక వాతావరణాన్ని కల్పించేందుకు తాను మద్దతు ఇస్తానని హామీ ఇచ్చారు. డిక్కీ వ్యవస్థాపకులు పద్మశ్రీ మిలింద్ కాంబ్లే ఉద్యోగాలు కాకుండా ఉద్యోగులను సృష్టించే వారు కావాలనే ఆత్మ విశ్వాసపూరిత సందేహాన్ని ఆయన కొనియాడారు. యువతను వ్యవస్థ పరమైన వ్యాపార మార్గాల్లోకి తీసుకు రావడంలో డిక్కీ చేసస్తున్న కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డిక్కీ జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ నర్ర రవికుమార్, డిక్కీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు దాసరి అరుణ, డిక్కీ నెక్ట్ జనరేషన్ కన్వీనర్ ఎం.అరుణ్ కుమార్, డిక్కీ రాష్ట్ర సమన్వయ కర్త దాసరి నారాయణ, డిక్కీ నెక్ట్ జనరేషన్ సహ కన్వీనర్ వి.గౌతమ్, డిక్కీ కరీంనగర్ జిల్లా సమన్వయ కర్త టీ.వెంకటేష్, డిక్కీ సీనియర్ సభ్యులు సీతారామ్, బాల నారాయణ, బాను, డి.రవి,భూపాల్ తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర మంత్రి జితన్ రామ్ మాన్‌జీని మరా ్యదపూర్వకంగా కలిసిన పద్మశ్రీ నర్ర

## కమర్షియల్ భవనాలు, గృహాల్లో విద్యుత్ రక్షణ చర్యలు తీసుకోవాలి

**- తెలంగాణ ఎలక్ట్రికల్ లైసెన్సింగ్ బోర్డు కార్యదర్శి కాంతారావు**

**హైదరాబాద్ మే28,ప్రభాతవార్త :**



కమర్షియల్ భవనాలతో పాటు ప్రతి ఇంట్లో విద్యుత్ రక్షణ చర్యలు పాటించాలని తెలంగాణ ఎలక్ట్రికల్ లైసెన్సింగ్ బోర్డు కార్యదర్శి కాంతారావు అన్నారు. షార్ట్ సర్క్యూట్ ప్రమాదాల నివారణపై విద్యుతనిఖీశాఖ (సీఈఐజీ) ఆధ్వర్యంలో సూపర్వైజర్లు, వైర్మెన్లు ప్రజల్లో అవగాహన కల్పించే దిశగా ప్రచారం కల్పిస్తున్నట్లు బుధవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రతి భవనంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ఇళ్లలో షార్ట్ సర్క్యూట్ ప్రమాదాల నివారణకు ఆర్సీసీబీ, ఈఎల్సీబీ విధిగా ఏర్పాటుచేసుకోవాలని సూచించారు. ప్రతి ఇంటికి ఎర్ పిట్లు ఏర్పాటుచేసుకోవాలన్నారు. 30 మిల్లియాంప్స్ విద్యుత్గలు వినియోగించుకోవాలని, విద్యుత్ లైట్ల పాయింట్లకు 1.5 స్వేర్ఎంఎం, పవర్ పాయింట్లు, సాకెట్లకు 2.5 స్వేర్ ఎంఎం, ఏసీ యూనిట్లకు 4 స్వేర్ ఎంఎం విద్యుత్గలు వినియోగించాలన్నారు. ప్రతి భవనానికి ఐఈసీ 62305 ప్రకారం లైటింగ్ కండక్టర్లు నిర్మించుకోవడంతో నాటు దారికి ఎర్తింగ్ ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రభుత్వం సర్టిఫై చేసిన ఎలక్ట్రికల్ కాం ట్రాక్టర్లతో మాత్రమే ఎలక్ట్రికల్ పనులు చేయించుకోవాలన్నారు.

## ఎన్‌టిఆర్‌కు టిడిపి నాయకులు నివాళి



**చార్మినార్,మే 28 ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి కార్యక్రమం యాకుత్‌పుర నియోజకవర్గం పరిధిలోని గౌలిపుర చౌరస్తాలో బుధవారం గౌలిపుర డివిజన్ టిడిపి అధ్యక్షులు గోష భాను ప్రకాష్ ఆధ్వర్యంలో జరిగింది. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం టిడిపి కో ఆర్డినేటర్ నాగు నగేష్,యాకుత్‌పుర నియోజకవర్గం టిడిపి ఇంఛార్జి మహ్మద్ అబ్దుల్ షఫీక్ షర్ఫాన్ పార్టీ జెండాను ఆవిష్కరణ చేసి స్వర్గీయ ఎన్‌టిఆర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## జీహెచ్ఎంసీ మహిళా అధికారిపై ఎమ్మెల్యే అనుచరుడు పరుష పదజాలంతో దూషణ

**-ఆస్పత్రి పాలైన అధికారి**
**-పోలీసులకు ఫిర్యాదు...**
**ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన**

**బేగంపేట మే 28,ప్రభాతవార్త**

నగరానికి చెందిన ఒక ఎమ్మెల్యే అనుచరుడు ఓ మహిళ అధికారిణిని పరుషమైన పదజాలంతో దూషిస్తూ బెదిరింపులకు పాల్పడటమే కాకుండా పోవే పో.రెండు రోజులు ఆగు నీ పని చెబుతా.నిన్ను ఎక్కడ నిల్బోబెట్టాలో అక్కడ నిల్బోబెడతా.రెండు రోజుల్లో నీ పని చెబుతా అంటూ దూషణలతో బెదిరింపులకు పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఈ ఘటన వివరాలు పోలీసులకు,జీహెచ్ఎంసీ జెడ్సీకి,డీసీకి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఇలా ఉన్నాయి. బేగంపేట ప్రకాశంనగర్‌లోని వెల్కిన్ పార్కు అపార్ట్‌మెంట్స్ ఎదురుగా ఉన్న ఆక్రమణల తొలగింపు విషయంపై ఫిర్యాదులు అందడంతో బేగంపేట సర్కిల్ టౌన్ ప్లానింగ్ డీసీపీ సుష్మిత ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ నెల 17న వాటిని కూల్చివేయాలని నిర్ణయించుకున్నారు.అందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేసుకోగా వాటిపై కోర్టు ఆర్డర్సు ఉన్నాయంటూ ముందు రోజు రాత్రి తెలియడంతో ఎంఎస్‌సీ ఆదేశాల మేరకు కూల్చివేతల నిర్ణయాన్ని విరమించుకున్నారు. కూల్చివేతలు చేయకపోవడంపై ఈ నెల 21న నగరానికి చెందిన ఒక ఎమ్మెల్యే అనుచరుడు సుదీప్ పటేల్ బేగంపేట డిప్యూటీ కమీషనర్ ఛాంబర్‌కు వచ్చాడు.అదే సమయంలో డీసీ తన ఛాంబర్‌కు టౌన్‌ప్లానింగ్ డీసీపిని పిలిపించాడు.ఆమె వివరణతో కూడిన లేఖ ఇచ్చే లోగానే ఆమెపై సుదీప్ పటేల్ మాటలతో చెలరేగి పోయాడు.టౌన్ ప్లానింగ్ డీసీపీతో పాటు ఎంఎస్‌సీపై నోటికొచ్చినట్లు మాట్లాడాడు.పోవే పో నువ్వెందే లెటర్ ఇచ్చేది నాకు.ఎంఎస్‌సీ ఎవడే నీకు సజెషన్ ఇవ్వడానికి నువ్వు ఎవ్వరే నాకు లెటర్ ఇవ్వడానికి.నీలెటర్ అక్కర్లేదు పో.రెండు రోజులు ఆగు నీ పని చెబుతా.నిన్ను ఎక్కడ నిలబెట్టాలో అక్కడ నిలబెడతా,నీ పని చెప్తా అంటూ అమర్యాదగా,అసభ్య పదజాలంతో దూషించడన్నారు.మహిళా అధికారిపై సదరు వ్యక్తి దురుసుగా వ్యవహరిస్తున్నా పక్కనే ఉన్న డీసీ సైతం చూస్తుండి పోవడంతో సుష్మిత తీవ్ర మనస్థాపానికి గురై తన పట్ల దురుసుగా ప్రవర్తించిన సుదీప్ పటేల్ పై చర్యలు తీసుకునేలా పోలీసులకు లేఖ రాయాలంటూ డిప్యూటీ కమీషనర్‌కు లేఖ రాసారు.ఈ మేరకు ఆయన జరిగిన సంఘటనపై నార్త్‌జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్‌కు లేఖ రాసి సుదీప్ పటేల్ పై చర్యలు తీసుకోవాలని లేఖ ద్వారా విజ్ఞప్తి చేసారు.ఈ నెల 23న సుష్మిత వెస్ట్ మారేడు పల్లి పోలీసుస్టేషన్ లో కూడా ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసారు.ఈ సంఘటన తో సదదు అధికారిణి తీవ్ర మనోవేదనకు గురై డిప్రెషన్‌లోకి వెళ్లిపోగా వారి కుటుంబసభ్యులు ఆస్పత్రికి తరలించడంతో ఆమె ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

## కురుమ సంఘం ఎన్నికల నిర్వహణ కమిటీ ఏర్పాటు

**-రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు యెగ్గే మల్లేశం**

**అఫ్జల్‌గంజ్,మే 28ప్రభాతవార్త:** రాష్ట్ర కురుమ సంఘం ఎన్నికలను నిర్వహించేందుకు ఎన్నికల కమిటి ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్సీ యెగ్గే మల్లేశం కురుమ తెలిపారు.ముస్లింజంగ్‌పూల్‌లోని తెలంగాణ రాష్ట్ర కురుమ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోఆయన మాట్లాడుతూ కురుమ సంఘం ఎన్నికల నిర్వాహణ కమిటి చైర్మన్‌గా న్యాయవాది ఎ.శ్రీనివాస్ కురుమ,సభ్యులుగా గొరిగె కృష్ణకురుమ,న్యాయవాది సదానందం, కె.సదానందం, డి.ప్రవీణ్‌కుమార్,డి.ప్రకాష్‌కుమార్‌లను నియమించినట్లు తెలిపారు.నూతనంగా ఏర్పాటైన కమిటి గ్రామాలు,మండలాలు,జిల్లాలలో పర్యటించి,కురుమ సంఘం ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఎన్నికల కమిటి ఆధ్వర్యంలో రాష్ట్ర కురుమ సంఘం ఎన్నికల కమిటికి ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందన్నారు.ఎన్నికల కమిటి చైర్మన్‌గా నియమితులైన ఎ.శ్రీనివాస్ కురుమ మాట్లాడుతూ... ఒక మండలానికి 14 మంది సభ్యులుగా,ఒక జిల్లానుంచి 17మంది సభ్యులను ఎన్నుకుంటామన్నారు.తర్వాతజిల్లా నుంచి ఎన్నకైన 17మంది సభ్యులు రాష్ట్ర సంఘం ఎన్నికల్లో పాల్గొన్ని,రాష్ట్ర నూతన కమిటిని ఎన్నుకుంటారన్నారు.ఇందులో 32 జిల్లాలు, జిహెచ్ఎంసి పరిధిలోని 24 నియోజవర్గాలకు ఎన్నికలను నిర్వహిస్తామన్నారు .మొత్తం 952 మందిసభ్యులు,రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఓటు రూపంలో ఎన్నుకుంటామన్నారు.ఎన్నికలు పూర్తిగా పారదర్శకంగా, ఎలాంటి అవినీత అక్రమాలకు జరగకుండా నిబద్ధతోఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించి, పర్యవేక్షిస్తారన్నారు. ఈసమావేశంలో కురుమసంఘం మహిళా అధ్యక్షురాలు తమగొండ బాలమణి, జంటనగరాల మహిళా అధ్యక్షురాలు విజయ,శ్యామల, సుగుణ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల నిర్వాహణ కమిటి చైర్మన్ శ్రీనివాస్ కురుమ నియామకం

## అడిక్‌మెట్ డివిజన్ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు

**-ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్**



సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, చిత్రంలో బిఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సురేందర్ తదితరులు

**చిక్కడపల్లి, మే 28 ప్రభాతవార్త:** అడిక్‌మెట్ డివిజన్‌లో మంచినీటి, డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. బుధవారం బిఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సురేందర్, ఎస్సార్టీ కాలనీ అధ్యక్షుడు యాదగిరి నేతృత్వంలో ఆ ప్రాంతంలో ఎమ్మెల్యే ముఠాగోపాల్ పాదయాత్ర నిర్వహించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అడిక్‌మెట్ డివిజన్‌ను ఆదర్శవంతమైన డివిజన్‌గా తీర్చిదిద్దడానికి తనవంతు సహాయ సహకారాన్ని అందిస్తానన్నారు. ప్రజలు కూడా డివిజన్‌లో ఎటువంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి సంపూర్ణ సహకారాన్ని అందిస్తానన్నారు.

## ఎన్‌టిఆర్ జీవితం నేటి వారికి మార్గ దర్శనం

**ప్రముఖ దర్శకుడు రేలంగి నరసింహారావు**



వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజుకు ఎన్ టి ఆర్ స్మారక పురస్కారం తో పాటు 'లలితకళోధారక బిరుదు' చేసిన దృశ్యం

**చిక్కడపల్లి, మే 28 ప్రభాతవార్త:**

వృతి పట్ల అంకిత భావం క్రమ శిక్షణ దీక్ష పట్టుదల కల నందమూరి తారక రామారావు జీవితం నేటి వారికి మార్గ దర్శనం అని ప్రముఖ దర్శకుడు రేలంగి నరసింహారావు అన్నారు. బుధవారం శోభా ఇంటర్నేషనల్ అకాడమీ అధినేత్రి, గాయనీ శోభా నిర్వహణలో విఖ్యాత నటుడు నందమూరి తారక రామారావు 102 వ జయంతి సందర్భంగా వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు కు ఎన్ టి ఆర్ స్మారక పురస్కారం తో పాటు 'లలితకళోధారక బిరుదు' ప్రదాన సభ జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న రేలంగి నరసింహారావు వంశీ రామ రాజు ను సత్కరించి మాట్లాడారు. వంశీ రామరాజు ఏభై ఏళ్ళ పైగా వంశీ సంస్థల స్థాపించి అన్ని లలిత కళలు ను ప్రోత్సహించారని ప్రశంసించారు. క్రమశిక్షణ, దీక్ష, పట్టుదల, అంకిత భావం, ఎన్‌టిఆర్ వలెనే రామ రాజు వ్యక్తిత్వం అని వివరించారు. అధ్యక్షత వహించిన సినీ జర్నలిస్ట్ యస్ వి రామా రావు మాట్లాడుతూ తెలుగు సినీ పరిశ్రమ కు ఎన్‌టిఆర్ రామాయణం అన్నారు. వంశీ రామరాజు వంశీ బర్కిలీ అవార్డ్ లు వొక నాడు తెలుగు రాష్ట్రం లో సంచలనం అన్నారు. అయన వికలాంగులు కు చేస్తున్న సేవ విశేషం అన్నారు. వేదిక పై డాక్టర్ తెన్నేటి సుధ, కళా పోషకులు మదు జగన్నాథ్ తదితరులు పాల్గొనగా సంస్థ స్థాపకులు శోభ కార్యక్రమం నిర్వహించారు. తొలుత శోభ రాజేంద్ర ప్రసాద్ ,శంకర్,శాంతి శ్రీ తదితర లు పాడిన పాటలు ఆకట్టుకున్నాయి.



దళితరత్న అవార్డులు అందుకున్న గంగని రాజు, అమూల్ రాజు, గుండద శేఖర్‌లకు శుభాకాంక్షలు తెలిపిన బండ్లగూడ జాగీర్ మాజీ సర్పంచ్ గంగని హరికృష్ణ తదితరులు.

## నలా పూడికతీత పనులను వేగవంతం చేయండి



పనులను పరిశీలిస్తున్న గాంధీనగర్ కార్పొరేటర్ పావనీ వినయకుమార్

**చిక్కడపల్లి, మే 28 ప్రభాతవార్త:** గాంధీనగర్ డివిజన్ అశోక్ నగర్ లోని స్ట్రీట్ నెంబర్ 2 వద్ద జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ సిబ్బంది నిర్వహిస్తున్న డిసిల్టింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ విజ్ఞప్తి చేశారు. బుధవారం స్థానిక కార్పొరేటర్ పావనీ వినయకుమార్ ఇంజనీరింగ్ అధికారులు, అసిస్టెంట్ ఇంజనీర్ అబ్దుల్ సలామ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహేష్, బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ. వినయ్ కుమార్, బీజేపీ నేతలతో కలిసి పర్యవేక్షించారు. రానున్న వర్షా కాలం దృష్ట్యా నాలా ద్వారా లోతట్టు ప్రాంతాలలోకి వరద నీరు చేరకుండా నాలాలో పేరుకుపోయిన చెత్త చెదారం,మట్టిని తొలగించేందుకు చేపడుతున్న డిసిల్టింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. వర్షాల వల్ల వరద ప్రవాహంతో ఎలాంటి ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పనులు చేపట్టాలని సూచనలు చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీకాంత్,పి.నర్సింగ్ రావు,ఆనంద్ రావు,సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త వాటర్,సీవరేజ్ పైపు లైన్లు ఏర్పాటు చేయాలి



బాలాపూర్ వాటర్ వర్క్స్ జిఎంకు వినతి పత్రం అందజేస్తున్న చాంద్రాయణగుట్ట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బోయ నరేష్

**చార్మినార్,మే 28 ప్రభాతవార్త :** పాతబస్తీ చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో కొత్త వాటర్ పైప్ లైన్లు,నూతన సీవరేజ్ లైన్లను ఏర్పాటుచేయాలని కోరుతూ బుధవారం చాంద్రాయణగుట్ట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బోయ నరేష్ బాలాపూర్ వాటర్ వర్క్స్ జిఎం సంతోష్ కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. నియోజకవర్గంలోని కొన్ని బస్తీలలో మంచి నీళ్లకు బదులుగా కలుషితమైన నీళ్ల సరఫరా అవుతున్నాయని స్థానికులు నా దృష్టికి తీసుకు రావటంతో ఈ విషయాన్ని బాలాపూర్ వాటర్ వర్క్స్ జిఎంకు తెలియ జేశానని బోయ నరేష్ తెలిపారు. సానుకూలంగా స్పందించిన జిఎం సంతోష్ కుమార్ తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారని ఆయన తెలిపారు.



గంధంగూడ విద్యానగర్‌లో డ్రైనేజి సమస్య పరిష్కరించిన మున్సిపల్ కమిషనర్ శరత్‌చంద్రకు కృతజ్ఞతలు తెలిపిన నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రేమ్ కుమార్.


కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న హరికృష్ణ

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ సర్కారు ధ్యేయం

### నియోజకవర్గ ఇన్‌చార్జి హరికృష్ణ

**సిద్దిపేట అర్బన్, మే 28, ప్రభాతవార్త :** కాంగ్రెస్ సర్కారు పేదల కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను సిఎం రేవంత్ రెడ్డి ప్రజా పానలకు అకర్షితులై వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు ఆయా పార్టీలకు రాజీనామాలు చేసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ అన్నారు. సిద్దిపేట అర్బన్,నారాయణరావుపేట మండలలోని వివిధ గ్రామాలకు చెందిన బిఆర్ ఎస్ కార్యకర్తలు, నాయకులు ఆ పార్టీకి రాజీనామాచేసి క్యాంపు కార్యాలయంలో బుధవారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆయన పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. నారాయణరావుపేట మండలం గోపులాపూర్ నుంచి 50 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు డిసిసి ఉపాధ్యక్షులు మంద పాండు, దేవయ్య ఆధ్వర్యంలో, సిద్దిపేట అర్బన్ మండలం బొగ్గులోనిబండ నుంచి 150 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు బత్తిని నవీన్‌గౌడ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరినట్లు తెలిపారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ సర్కారు ముందుకు సాగుతుందన్నారు. పార్టీలో కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తలకు గుర్తింపు లభిస్తుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగుర వేయడానికి కార్యకర్తలు సైనికుల్లా సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎఎస్ఐ



ఉపాధి హామీ కూలీలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**కోహెడ, మే 28,ప్రభాతవార్త :** సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎఎస్ఐ బాలగంగాధర్ తిలక్ అన్నారు. మండలపరిధిలోని నాగ సముద్రాల గ్రామంలో బుధవారం ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న కార్మికులకు మహిళల రక్షణ చట్టాలు, సైబర్ నేరాలు, సామాజిక రుగ్మతులు, ర్యాగింగ్, ఇవిటీజింగ్, ఫోక్సో, నూతన చట్టాలపై హుస్నాబాద్ షీటీమ్స్ తో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏదైనా సంఘటన జరిగితే పోలీసులకు తెలియజేయాలన్నారు. అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందన్నారు. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవలు అందించడం జరుగుతుందన్నారు. గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వేసవి కాలంలో పిల్లలను ఈతకు వెళ్లకుండా చూడాలన్నారు. మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేసిన అవహేళనంగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సీపీ కార్యాలయం షీటీమ్ నంబరు 8712667434కు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో షీటీమ్ బృందం సదయ్య, ప్రశాంతి, స్వప్న, కృష్ణ పాల్గొన్నారు.

## అసంపూర్తిగా వున్న ఇళ్లను వెంటనే పూర్తి చేయాలి

### బిజెపి పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు


వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

**హుస్నాబాద్ రూరల్, మే 27, ప్రభాతవార్త :** పట్టణంలో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూంలను వెంటనే పూర్తి చేయాలని కోరుతూ ఆర్ అండ్ బి డిఈ నరేందర్‌రెడ్డికి బిజెపి ఆధ్వర్యంలో లబ్దిదారులతో కలసి ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు బుధవారం వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం హుస్నాబాద్ పట్టణ శివారులో 96 ఇండ్లు పూర్తి కాకుండానే లబ్దిదారులకు అందజేశారని అందులో లబ్దిదారులు ఉండేందుకు కనీస సౌకర్యాలు లేవన్నారు. ఆ ఇండ్లు మంజూరైన లబ్దిదారులకు ఇండ్లు వచ్చిన సంతోషం కూడా గత ప్రభుత్వం చేసిందని, అయితే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కూడా రెండు సంవత్సరాలు దగ్గరకు వస్తున్నా ఇప్పటి వరకు వాటిని పట్టించుకోకపోవడం సబబు కాదన్నారు. ఇప్పటికైనా అసంపూర్తిగా ఉన్న ఇండ్లను పూర్తి చేయాలని లేని పక్షంలో లబ్దిదారులతో కలసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు వరియోగుల అనంతస్వామి, నాయకులు రాంప్రసాద్, రాజేందర్‌చారీ, కుమారస్వామి, పెద్ది శ్రీనివాస్, శారద, ఆనంద్, పద్మతో పాటు ఉన్నారు.

## బిసిలను అవమానిస్తే చూస్తూ ఊరుకోం

### బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ రవీందర్‌గౌడ్


మాట్లాడుతున్న రవిందర్‌గౌడ్

**హుస్నాబాద్ టౌన్, మే 28, ప్రభాతవార్త :** బిసిలను అవమానించాలని ఎవరు చూసినా చూస్తూ ఊరుకోబోమని బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవిందర్‌గౌడ్ అన్నారు. బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బిజెపి అధికారంలోకి వస్తే రాష్ట్రానికి బిసి ముఖ్యమంత్రిని చేస్తామని హామీలు ఇచ్చి అధికారం రానందున బిసిలపై కక్ష సాధింపులకు దిగుతోందని మండిపడ్డారు. సిద్దిపేట బిజెపి జిల్లా అధ్యక్షులు 30 ఏండ్ల తర్వాత సిద్దిపేట జిల్లాకు పార్టీ అధ్యక్షునిగా ఎదిగితే అగ్రవర్గ నాయకులు చూస్తూ వోర్చుకోలేక తనపై కుట్రలు చేస్తూ తనను అవమానించేలా వ్యవహరించడంతోపాటు పదవిని తీసివేయాలని చూస్తున్నారని బిసిల జోలికి ఎవరు వచ్చినా.. వారు ఎంతటి వారైనా చూస్తూ ఊరుకోబోమని స్పష్టంచేశారు. సమావేశంలో ముదిరాజ్ సంఘం నాయకులు పొన్న మల్లయ్య, రాగుల శ్రీనివాస్, శంకర్, బాలయ్య ఉన్నారు.

## పేద కుటుంబ వివాహానికి ఆర్థిక సహాయం

**నారాయణఖేడ్, మే 28 ప్రభాతవార్త :**హనుమంతరావుపేట్ గ్రామానికి చెందిన వెంకటేశం సునీత కుమార్తె వివాహానికి ఆర్థికసహాయాన్ని అందించి అండగా నిలిచిన జిఎంఆం ఫౌండేషన్ ఈ సహాయం జిఎంఆం ఫౌండేషన్ చైర్మన్ గుఱ్ఱపు మచ్చేందర్ సూచనమేరకు అందించడం జరిగింది ఇందులో అలికాన్‌పల్లి మాజీ సర్పంచ్ రవీందర్‌నాయక్ జిఎంఆం ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీనివాస్‌సాగర్,అభిపవర్ జిఎంఆం రమేష్‌బాబు,రాములు, ఉన్నారు.

# ఘనంగా ఎన్‌టిఆర్ జయంతి వేడుకలు


గజ్వేల్‌లో ఎన్‌టిఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న అభిమానులు


హుస్నాబాద్‌లో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

**గజ్వేల్ టౌన్, మే 28 (ప్రభాతవార్త):** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, విశ్వ విఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్బంగా బుధవారం గజ్వేల్ పట్టణంలో ఎన్‌టిఆర్ అభిమానుల ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ గజ్వేల్ మండల అధ్యక్షుడు నల్ల రాము, ఎన్‌టిఆర్ అభిమాన సంఘం నాయకులు వేముల వెంకటేశ్వరరావు, పరుచూరి రాజు మాట్లాడుతూ సామాజిక విప్లవానికి నాంది వేసిన మహానేత ఎన్‌టిఆర్ అని, రెండు రూపాయలకు కిలో బియ్యం, చేనేత వస్త్రాల పంపిణీవంటి కార్యక్రమాల ద్వారా ఎంతోమంది పేదల కుటుంబాల్లో వెలుగులు నింపిన వ్యక్తి ఎన్‌టిఆర్ అని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు ఎంఆర్ఎఫ్ శ్రీనివాస్, పరుచూరి చింతకుమార్, ఆర్‌కె.శ్రీనివాస్, వెంకట్‌రావు, ప్రసాద్, నాయిని తిరుపతి, జె.విఠల్, రాచకొండ శ్రీనివాస్, రిమ్మనగూడ శ్రీనివాస్, మోచె ప్రభాకర్, శ్రీధర్, భాగయ్య, ఎర్రవాడ వెంకటి, జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బలహీన వర్గాల ఆశా జ్యోతి ఎన్టీఆర్**

**హుస్నాబాద్ రూరల్, మే 28, ప్రభాతవార్త** బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీరామారావు అని తెలంగాణ తెలుగుదేశంపార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ బత్తుల శ్రీనివాస్ అన్నారు. బుధవారం రోజున తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ, డాక్టర్ ఎన్టీ రామారావు 102వ జయంతి వేడుకలను పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ శ్రేణులతో కలసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ రాష్ట్రానికి చేసిన సేవలను గుర్తు చేశారు. బలహీన వర్గాల అభివృద్ధికి ఆయన చేసిన కృషిని ప్రజలు సూర్య చంద్రులు ఉన్నంతకాలం మరిచిపోరన్నారు. బిసిలకు రాజ్యాధికారం సిద్ధించడంలో ముఖ్య పాత్ర పోశించింది తెలుగుదేశం పార్టీ అని గుర్తు చేశారు. ప్రస్తుతం ఎపి సిఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో పార్టీ తిరిగి తెలంగాణ రాష్ట్రంలో పూర్వ వైభవంలోకి వస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బత్తుల శంకర్, కార్యదర్శి ఆకుల వెంకటేష్, పట్టణ అధ్యక్షులు ఆంజనేయ శర్మ, నాయకులు మల్లాగౌడ్, రవీందర్, నర్సి రెడ్డి ఉన్నారు.


ఛత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టాపనకు భూమిపూజ చేస్తున్న దృశ్యం

## ఛత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టాపనకు భూమిపూజ

**రాయపోల్ మే 28 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో బుధవారం ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన కోసం గ్రామ పెద్దలు, యువకుల సమక్షంలో భూమి పూజ చేసారు.ఈ సందర్బంగా గ్రామస్తులు మాట్లాడుతూ..యావత్ భారత జాతి సగర్వంగా చెప్పుకునే ధీరుడు,వీరాత్వనికి ప్రతీకగా కొలుచుకునే వీరుడని,పుట్టుకతోనే వీరాత్వాన్ని పుణికిపుచ్చుకున్న యోదుడు ఛత్రపతి శివాజీ వారన్నారు. యుద్ద తంత్ర నిపుణుడు,మరాఠా రాజ్యాన్ని స్థాపించి మొఘల్ చక్రవర్తులను ఎదిరించి వారి సామ్రాజ్యాన్ని తన హస్తగతం చేసుకున్నాడని అన్నారు.ఎన్నో కోటలను తన స్వాధీనంలోకి తెచ్చుకొని ప్రజలకు అమోఘ పరిపాలనందించిన బహుజన చక్రవర్తి ఛత్రపతి శివాజీ అని అన్నారు.మొఘులులను గడగడలాడించి ఆనాడే సమానత్వ సాధనకు ఎంతో కృషి చేసి హిందుత్వాన్ని అనుసరించాడని అన్నారు.అనుక్షణం ప్రజా సంక్షేమం కోసం పాటుపడ్డ వ్యక్తి ఛత్రపతి శివాజీ వారన్నారు.కార్యక్రమంలో గ్రామస్తులు మంతూరి నానాయణ, రామకిష్టయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ రాజు, మధు,మహేష్, కిచ్చుగారి రాజు, మల్లేశం, ముత్తగౌడ్, సందీప్ తో పాటు గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత బ్యూటీషియన్ కోర్స్

### మెప్మా జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ ఇందిర

**నర్సాపూర్ మే 28, ప్రభాతవార్త:** మెప్మా నాబార్డ్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా బ్యూటీషియన్ కోర్సు నిర్వహిస్తున్నట్లు మెప్మా మెదక్ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ ఇందిరా, మెప్మా సీవో దేవపాల  లు తెలిపారు. బుధవారం నర్సాపూర్ లోని మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ పి రామకృష్ణారావు ఆధ్వర్యంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ( మెప్మా ) నాబార్డ్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ మహిళలు 18 సంవత్సరాలు నిండి 45 సంవత్సరాలు లోపుగల మహిళలకు ఉచితంగా బ్యూటీషియన్ కోర్సు 30 రోజులపాటు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కోర్సు చేయడానికి ఆసక్తి గల మహిళలు పదవ తరగతి చదువుకొని ఉండి, ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీ తో పాటు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో మెప్మా సిబ్బందికి సమర్పించాలని తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో ఉన్న మెప్మా సిబ్బందికి జిరాక్స్ తో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మెప్మా జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ ఇందిరా, మెప్మా సిఓ దేవపాల అన్నారు. కార్యక్రమంలో మెప్మా సిబ్బంది, పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న కమిషనర్ రామకృష్ణారావు, మెప్మా జిల్లా అధికారులు ఇందిరా, దేవపాల తదితరులు


తిరుపతిలో హుస్నాబాద్ వాసుల దృశ్యం

## తిరుపతిలో హుస్నాబాద్ వాసుల భజన

**హుస్నాబాద్ రూరల్, మే 28, ప్రభాతవార్త :** అఖండ హరినామ సంకీర్తనలో భాగంగా తిరుపతి వెంకటేశ్వరస్వామి వారి దర్శనానికి వెళ్లిన హుస్నాబాద్ మండలంలోని పొట్లపల్లి గ్రామానికి చెందిన శ్రీశివరామకృష్ణ భజన మండలి సభ్యులు బుధవారం తిరుమల తిరుపతి దేవస్థానంలో అఖండ హరినామ సంకీర్తనలతో స్వామివారికి భజన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. భజన కార్యక్రమంలో భజన మండలి సభ్యులు దేవరాజు, మల్లయ్య, జగదీశ్వర చారి, లక్ష్మీనారాయణచారి, చంద్రమౌళి, సుధాకర్‌రావు, పద్మనాభచారి, రవింద్రచారి, లక్ష్మయ్య, నందం, హనుమంతు, సదానందం, ప్రసన్నకుమూర్, మల్లేశం తదితరులు ఉన్నారు.

## వానాకాలం సాగుకు రైతులు సమాయత్తం కావాలి

### -రైతులకు అవగాహన కల్పించిన శాస్త్రవేత్తలు

**మర్కుక్, మే 28 (ప్రభాతవార్త):** వానాకాలం సమీపిస్తున్నందున రైతులు సాగుకు సమాయత్తం కావాలని ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ పరిశోధన స్థానం తోర్నాల డాక్టర్ ఎస్.శ్రీదేవి పేర్కొన్నారు. మంగళవారం మర్కుక్ రైతు వేదికలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, తోర్నాల ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.శ్రీదేవి మాట్లాడుతూ రైతులు పంటలసాగులో యూరియా వాడకాన్ని తగ్గించాలన్నారు. విత్తనాలు కొనుగోలుచేసినప్పుడు రశీదు తీసుకొని భద్రపర్చుకోవాలని చెప్పారు. తోర్నాల శాస్త్రవేత్త డాక్టర్ సిహెచ్.పల్లవి మాట్లాడుతూ నేల ఆరోగ్యాన్ని సంరక్షించడానికి వరి కొయ్యకల్లు కాల్చవద్దని, పచ్చిరొట్ట ఎరువులైన జీలుగ, జనుము, పిల్లి పెసరను వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వసంతరావు, హార్టికల్చర్ అధికారి డి.రమేష్, వ్యవసాయ విస్తరణాధికారులు విష్ణువర్ధన్, మునీరాబేగం, మీనాక్షి, రైతులు పాల్గొన్నారు.

## చలో వరంగల్‌ను విజయవంతం చేద్దాం

**గజ్వేల్ టౌన్, మే 28 (ప్రభాతవార్త):** ఈనెల 31వ తేదీన వరంగల్‌లో జరిగే ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల జాతీయ కార్యవర్గ సదస్సును విజయవంతం చేయాలని ఎంఎస్‌పి రాష్ట్ర నాయకుడు మైస రాములు పిలుపునిచ్చారు. బుధవారం గజ్వేల్ అంబేద్కర్ భవన్‌లో గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఉబ్బని ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ స్థాయి ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భారత అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ పురస్కారాన్ని భారత రాష్ట్రపతి చేతులమీదుగా అందుకొని ఢిల్లీ నుండి ఈనెల 31న వరంగల్‌కు విచ్చేయుచున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలుకనున్నట్లు తెలిపారు. కావున గజ్వేల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బొమ్మని మహేష్, మర్కుక్, కుకునూర్‌పల్లి అధ్యక్షులు మొండి రమేష్, చిన్నరాజుగారి కిషన్, నాయకులు కొక్కొండ నర్సింలు, సంగాపురం రవి, గూడూరు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మైస రాములు

# నేటి నుంచి శ్రీరేణుకా మాత విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు


విగ్రహ ప్రతిష్టామహోత్సవాల పత్రికను ఆవిష్కరిస్తున్న వాల్‌దాస్ రాధా మల్లేష్ గౌడ్ తదితరులు

**నర్సాపూర్, మే 28, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గొల్లపల్లిగ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీరేణుకా మాత ఆలయంలో ఈనెల 29 నుండి జూన్ 1 వరకు నాలుగు రోజులపాటు శ్రీరేణుకా మాత విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్మాణదాత, బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్‌దాస్ రాధా మల్లేష్ గౌడ్ తెలిపారు. బుధవారం ఈ సందర్బంగా శ్రీ రేణుకా మాత ఆలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవాల పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాల్‌దాస్ రాధా మల్లేష్‌గౌడ్ మాట్లాడుతూ ఈ గ్రామంలో నూతనంగా శ్రీరేణుకా మాత ఆలయాన్ని నిర్మించామని తెలిపారు.ఆలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవం శ్రీగురు మదనానంద సరస్వతి పీఠాదీశ్వరులు మాధవానంద సరస్వతి స్వామి చేతుల మీదుగా విగ్రహ ప్రతిష్ట జరుగుతుందని తెలిపారు. కాగా ఈ మహోత్సవ కార్యక్రమానికి రుస్తుంపేట ఆత్మానందాశ్రమ పీఠాధిపతి రాజయోగి వెంకటస్వామి మహారాజ్ హాజరవుతారని తెలిపారు. ఈ విగ్రహాల ప్రతిష్టమహోత్సవం సందర్బంగా నాలుగు రోజులపాటు విగ్రహ దాత బాసంపల్లి వర్ష కిరణ్ గౌడ్‌తో వేద పండితులు ఆలయ పూజారి గౌడిచర్ల హరి ప్రసాద్‌శర్మ బృందం వేదమంత్రోచ్చారణ మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రతిరోజు నిర్వహించనున్నట్లు తెలిపారు.అంతేగాక ప్రతి రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు గొల్లపల్లిలో జరిగే శ్రీ రేణుకా మాత విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి గ్రామం తో పాటు పరిసర గ్రామాల ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఆ అమ్మవారి కృపకు పాత్రులై ఈ మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ నిర్మాణదాత బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్‌దాస్ రాధా మల్లేష్ గౌడ్, విగ్రహ దాత బాసంపల్లి వర్ష కిరణ్ గౌడ్ కోరారు.

ఈ కార్యక్రమంలో అరవింద్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, సత్యనారాయణగౌడ్, ఉదయ్‌గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తహసీల్దార్ చంద్రశేఖర్

## రేషన్ డీలర్లకు అవగాహన సదస్సు

**బెజ్జంకి, మే 28, ప్రభాతవార్త :** వర్షాకాలం నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలో భాగంగా జూన్, జూలై, ఆగస్టు మూడు నెలలకు సంబంధించి రేషన్ బియ్యాన్ని ఒకేసారి అందించాలనే ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో మండల పరిధిలోని 23 మంది రేషన్ డీలర్లకు అవగాహన సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. వర్షాకాలంలో వాగులు, రోడ్లపై నీటితో రవాణాకు ఇబ్బందులు తలెత్తుతాయని అందుకుగానూ మూడు నెలల రేషన్ బియ్యాన్ని లబ్దిదారులకు ఒకే సారి అందించేలా ప్రణాళికలను రూపొందిస్తుందని రేషన్ డీలర్లు వానకు తడవకుండా బియ్యం నిల్వ ఉండేలా చేసుకోవాలని..అలాగే సకాలంలో లబ్దిదారులకు రేషన్ బియ్యం అందేలా చూడాలని సూచించారు.

## నంది భట్టు నర్సింహరాజుకు ఉగాది పురస్కారం


ఉగాది పురస్కారాన్ని అందుకుంటున్న నంది భట్టు నర్సింహరాజు

**సంగారెడ్డి, మే 28, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంఘం ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఉగాది పురస్కారాలు అందచేశారు. సంఘం అభ్యున్నతికి, సామాజిక సేవలందిస్తున్న సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నంది భట్టు నర్సింహరాజు, ఉపాధ్యక్షులు కాంచనపల్లి రాంబాబు రాజులను తెలంగాణ రాష్ట్ర భట్రాజు అధ్యక్షులు దేవరాజు విష్ణువర్ధన్ రాజు శాలువాలతో సత్కరించి ఉగాది పురస్కారాలు (మెమోంటో) అందచేసి అభినందించారు.

## జిలుగు విత్తనాల పంపిణీ

**హవేలీఘనపూర్, మే 28, ప్రభాతవార్త:** మండలకేంద్రంలోని ఆగ్రో రైతు సేవా కేంద్రంలో సబ్సిడీపై పచ్చిరొట్ట ఎరువులు జిలుగు విత్తనాలను బుధవారం పంపిణి చేశారు. ఒక బస్తా 30 కిలోల ధర 2138 రూపాయలుగా ఉందని, ఒకబస్తా రెండున్నర ఎకరాలకి సరిపోతుదని మండల వ్యవసాయాధికారి బాల్‌రెడ్డి తెలిపారు.ఏఈవోలు ప్రశాంత్, రాకేష్, స్వాతి, భార్గవ్, నిర్వాహకులు రాజి రెడ్డి, నరేందర్ రెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.

## అందుబాటులో జనుము విత్తనాలు

**నర్సాపూర్ మే 28, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నత్నాయపల్లి గ్రామ శివారులో గల వ్యవసాయ పరిశోధన స్థానం లో జనుము విత్తనాలు రైతులకు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ శోభ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు అందుబాటులో జనుము విత్తనాలు ఉన్నాయని ఒక కిలో జనుము విత్తనాలకు రూ. 95 ధర ఉందని 30 కిలోల బస్తా అందుబాటులో ఉందని తెలిపారు. జనుము విత్తనాలు అవసరమున్న రైతులు నత్నాయపల్లిలో గల వ్యవసాయ పరిశోధన స్థానంకు వచ్చి ఈ విత్తనాలను కొనుగోలు చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ శోభ అన్నారు.

## మంద కృష్ణకు పద్మశ్రీ అవార్డు రావడం పట్ల హర్షం


రాష్ట్రపతి ముర్ము నుంచి పద్మశ్రీ అవార్డు అందుకుంటున్న కృష్ణమాదిగ

**నర్సాపూర్ మే 28, ప్రభాతవార్త:** ఎమ్మార్పీఎస్ ఉద్యమ నేత మంద కృష్ణమాదిగకు పద్మశ్రీ పురస్కారం లభించడంపట్ల హోలియో దాసరి హక్కుల పోరాట సమితి మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాఖమూరి యాదగిరి తో పాటు పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా హోలియో దాసరి నేత శాఖమూరి యాదగిరి మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి 59 ఎస్సీ కులాల వర్గీకరణ కోసం కాకుండా ఎస్సీల అభివృద్ధి కోసం మందకృష్ణమాదిగ చేసిన పోరాటం మరువలేనిది అన్నారు. అంతేగాక ఎస్సీ లోని 57 ఉపకులాలను వెలుగులోకి తెచ్చి ఉపకులాల హక్కుల కోసం పోరాటం చేశాడని తెలిపారు. అలాంటి మహోన్నత వ్యక్తి అయినా మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ పురస్కారం రావడం పట్ల దళిత పోరాటానికి దక్కిన గౌరవంగా భావిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నేత మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ పురస్కారం లభించినందులకు ఎంతో ఆనందంగా ఉందని శాఖమూరి యాదగిరి అన్నారు. కార్యక్రమంలో హోలియో దాసరి హక్కుల పోరాట సమితి నాయకులు రామ్‌చందర్, శాఖమూరి జగన్, శాఖమూరి వెంకటేష్, నవతేజ, కార్తీక్ తేజ తదితరులు పాల్గొన్నారు.

## హరికృష్ణకు త్రిషమ్మ ఆర్థిక సహాయం

**టేక్మాల్, మే 28 ప్రభాతవార్త:** ఆపదలో ఉన్నవారికి అండగా రాష్ట్ర మంత్రి తనయురాలు త్రిషమ్మ కాద్లూర్ గ్రామానికి చెందిన సామల హరి కృష్ణకు రెండు నెలల క్రితం యాక్సిడెంట్ జరగడంతో హైదరాబాద్ లోని హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న త్రిషమ్మ కుటుంబానికి రూ. 50 వేలను కార్యకర్తలచే ఆర్థిక సాయం అందజేశారు. హాస్పిటల్‌కు రూ. 1,20,000 డిస్కౌంట్ ఇప్పించారు, మొత్తం రూ. 1,70,000 ఆర్థికసాయం చేసిన త్రిష దామోదర్, హరికృష్ణకు ధైర్యాన్నిచ్చారు. భవిష్యత్తులో హరి కుటుంబానికి త్రిషమ్మ తోడుంటానన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయకోటి లక్ష్మీనారాయణ, టేక్మాల్ అంజయ్య, కాంగ్రెస్ యువ నాయకులు బక్క సిద్ధులున్నారు.

## ద్విచక్రవాహనం అదుపుతప్పి యువకుడి మృతి

**చిన్నశంకరంపేట, మే 28, ప్రభాతవార్త:** ద్విచక్రవాహనం అదుపుతప్పి బ్రిడ్జిని ఢీ కొట్టడంతో యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధి మిర్జాపల్లిలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మిర్జాపల్లి తండాకు చెందిన కాట్రోత్ రాజు (36), కూలి పనులు చేసుకుంటూ జివనం సాగిస్తున్నాడు. బుధవారం పని నిమిత్తం నార్సింగికి వెళ్లి తండాకు తిరిగి వస్తున్న క్రమంలో మిర్జాపల్లి రైల్వే బ్రిడ్జి వద్దకు రాగానే తను ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనం అదుపుతప్పి బ్రిడ్జికి ఢీ కొనడంతో తలకు బలంగా గాయం కావడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. కాగా మృతునికి ఒక కూతురు పెళ్లికాగా, ఒక కుమారుడు ఉన్నారు. మృతుని భార్య చాంగీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతదేహన్ని పోస్టు మార్టం నిమిత్తం రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.



రామచంద్రారెడ్డి నగర్‌లో పర్యటిస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్

## డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి : కార్పొరేటర్

**రామచంద్రాపురం, మే 28, (ప్రభాతవార్త):** రామచంద్రాపురం డివిజన్ రామచంద్రారెడ్డినగర్‌లో డ్రైనేజి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ హామీ ఇచ్చారు. రామచంద్రారెడ్డి నగర్ కాలనీలో మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాల్లోని డ్రైనేజీ పైప్‌లైన్ నిండి రోడ్లపై పారుతూ ఇళ్లు జలమయమయ్యాయి. విషయం తెలుసుకున్న కార్పొరేటర్ రాత్రికి రాత్రి జేసిబి, అధికారుల సహకారంతో పరిస్థితిని అదుపులోకి తెచ్చేలా చేశారు. బుధవారం ఉదయం అధికారులతో కలిసి కార్పొరేటర్ కాలనీలో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించారు. 50 లక్షల రూపాయలు వెచ్చించి సమస్యను పరిష్కరిస్తానని కాలనీ వాసులకు భరోసా కల్పించారు. లెవలింగ్‌తో కూడిన నూతన డ్రైనేజీ పైప్‌లైన్‌ను వేయాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సురేష్, ఈఈ సురేష్, డిఈ నరేందర్, ఏఈ దివ్య, డాక్టర్ విజయ్, మెచ్ఎండబ్ల్యుఎస్ సూపర్‌వైజర్ నాయక్, కాలనీ వాసులు వాసుదేవ్, భుజంగరెడ్డి, వీరారెడ్డి, యాదయ్య, విఠల్‌రెడ్డి, గోపాలకృష్ణ,, గోకుల్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్‌కు ఘన నివాళి



ఎన్‌టిఆర్‌కు నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

**జహీరాబాద్, మే 28, (ప్రభాతవార్త):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ప్రముఖ సినీ నటులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతిని బుధవారం జహీరాబాద్‌లో టిడిపినాయకులు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని రాంనగర్ కాలనీ చౌరస్తా ఎన్‌టిఆర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎన్‌టిఆర్ తెలుగు ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు బండమీది శ్రీనివాస్, సురేష్,రాంచందర్, టి శివన్న,శ్రీకారి గోపాల్, చెంగల్ జైపాల్, లక్ష్మణ్, నాగరాజ్, శికారి శ్రీనివాస్, తుక్కన్న, చెన్‌మల్లు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్‌పిని సన్మానించిన బంజారా నాయకులు



డిఎస్‌పి బానోత్ సైదానాయక్‌ను సన్మానిస్తున్న టిబేస్, బంజారా నేతలు

**జహీరాబాద్, మే 28, (ప్రభాతవార్త):** జహీరాబాద్ డిఎస్‌పిగా బాధ్యలు స్వీకరించిన బానోత్ సైదానాయక్‌ను బుధవారం టిబేస్, బంజారా నాయకులు ఘనంగా సన్మానించారు. పట్టణంలోని డిఎస్‌పి కార్యాలయంలో నాయకులు మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టిబేస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ తులసిరామ్ రాథోడ్, మాజీ జడ్పీటిసి సభ్యులు కిషన్ రావ్ పవార్, సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అర్జున్ చౌహాన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ బానోత్, జహీరాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి హన్మంత్ పవార్, డివిజన్ గౌరవ అధ్యక్షులు హీరు రాథోడ్, డివిజన్ కోశాధికారి దళ్‌సింగ్ రాథోడ్, నాయకులు శక్రుపోలీస్, చందర్ పోలీస్ తదితరులు పాల్గొన్నారు.

## వాసర్‌లో భక్తి ప్రపత్తులతో విగ్రహాల ప్రతిష్ఠాపన

### -హాజరై పూజలు చేసిన కాంగ్రెస్ నేతలు

**సిర్గాపూర్, మే 28, (ప్రభాతవార్త):** మండల పరిధిలోని వాసర్ గ్రామంలో సిద్దేశ్వరలింగ స్థాపన, శ్రీగణేశ్, నాగదేవత, పోచమ్మ, నంది విగ్రహాల పునప్రతిష్ఠాపన పూజా కార్యక్రమాలో బుధవారం శోభాయమానంగా భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. బ్రాహ్మణులు వేదమంత్రాలు వల్లిస్తుండగా విగ్రహాల ప్రతిష్టాపన పూజాకార్యక్రమాలు నేత్రపర్వంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి రాకేష్ శెట్కార్, యువనేత సాగర్‌శెట్కార్‌లను ఆలయ కమిటీ బాధ్యులు ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో మనూర్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంగమేష్ పాటిల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్ పాటిల్, నాయకులు శివకాంత్ పాటిల్, శివాజీ పాటిల్, అంతు పాటిల్, జైవంత్,వెంకట్‌రెడ్డి, హన్మంత్, సంజీవ్, జగదీశ్, మహాలింగ్ పాటిల్,, దత్తురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఆలయంలో శ్రీనివాస్ ప్రత్యేక పూజలు...**

వాసర్ గ్రామంలో నిర్వహించిన విగ్రహాల పునప్రతిష్ఠాపన పూజా కార్యక్రమంలో టిసిసిసి సభ్యులు కే శ్రీనివాస్ పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న శ్రీనివాస్‌ను ఆలయ కమిటి బాధ్యులు సాదరంగా స్వాగత ం పలికి శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శివాజీ పాటిల్, అంతు పాటిల్, జైవంత్, వెంకట్‌రెడ్డి, ప్రకాష్ పాటిల్, దానజీ పాటిల్, దివాకర్‌రెడ్డి, విఠల్‌రెడ్డి, బాబురావు, హన్మంత్,, సంజీవ్, జగదీష్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర సన్నిధిలో నవగ్రహాల ప్రతిష్ఠాపన

**న్యాల్‌కల్, మే 28, (ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వర ఆలయ సన్నిదిలో బుధవారం నవగ్రాహాల ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు వేద మంత్రోచ్చరణల మధ్య కొనసాగింది. బ్రాహ్మణులు వేద మంత్రాలు వల్లిస్తుండగా భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి నవగ్రాహలను ప్రతిష్టించారు. ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలకు గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు (అన్నదానం) అందచేశారు.

## రైతుల ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు

**నర్సాపూర్ మే 28, (ప్రభాతవార్త):** మండల పరిధిలోని నత్నాయపల్లి, అహ్మద్ నగర్ గ్రామాల్లో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతలకు పంటలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు మాట్లాడుతూ పంటలపై ఎరువుల యాజమాన్యం, యూరియా వాడకం తగ్గించడం, రసాయనిక ఎరువులు వాడటం వల్ల కలిగే నష్టాలను తెలియజేయడం, సేంద్రీయ ఎరువుల వాడకం, వరి పత్తి పంటల సాగులో తీసుకోవలసిన మెలుకువలు, వరి పంటల యాజమాన్యం, సస్యరక్షణ చర్యలు, పురుగుల మందుల వాడకం, పంటల మార్పిడి వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులు అడిగిన సందేహాలను శాస్త్రవేత్తలు అడిగి తెలుసుకుని నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ గీత, డాక్టర్ పద్మశ్రీ, డాక్టర్ శ్రీలత, డాక్టర్ గాయత్రి లతోపాటు ఏఈవోలు చంద్ర వేణి, తేజస్విని, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఎరువులు, విత్తనాల కొరత లేకుండా చూడాలి

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్



చేగుంటలో ఎరువుల దుకాణంలో తనిఖీలు నిర్వహిస్తున్న మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**సంగారెడ్డి బ్యూరో, మే 28, ప్రభాతవార్త**

రైతులకు ఎరువులు, విత్తనాలు కొరత లేకుండా చూడాలని కలెక్టర్ రాహుల్‌రాజ్ అధికారులను ఆదేశించారు. బుధవారం చేగుంటలోని శ్రీనివాస ఫెర్టిలైజర్ షాపును మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరువుల స్టాక్ రిజిస్టర్, నిలువలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రైతులకు కావలసిన ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఎలాంటి కొరత లేదన్నారు. జిల్లాలో రైతులకు ఎరువులు విత్తనాలు పురుగు మందులు సకాలంలో అందేవిధంగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నకిలీ విత్తనాలను నియంత్రణలో భాగంగా వ్యవసాయ, పోలీస్ శాఖల సమన్వయంతో టాస్క్‌ఫోర్స్ బృందాలు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విత్తనాలు ఎరువులు, పురుగుమందుల షాపుల యజమానులు ఎక్స్పరిడేట్‌లోపు అమ్మాలని, నకిలీవిత్తనాల అమ్మితే కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేస్తామన్నారు. జిల్లాలో పత్తి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, ప్రభుత్వం ద్వారా సూచించిన నాణ్యమైన పత్తి విత్తనాలు ఉపయోగించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. అవసరానికి అనుగుణంగా పచ్చిరొట్ట విత్తనాలు రైతులకు సబ్సిడీతో పంపిణీ చేస్తున్నట్లు సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం మోపాలని నిరంతర తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్లకు సూచించడం జరిగింది అన్నారు, నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారని సూచించారు.

జిల్లా వ్యాప్తంగా యూరియా 8,115 మెట్రిక్ టన్నులు, డిఏపి 745 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 2,738 మెట్రిక్ టన్నులు, పొటాష్ 450 మెట్రిక్ టన్నులు, సూపర్ ఫాస్పేట్ 280 మెట్రిక్ టన్నులు అన్నీ కలిపి 12326 మెట్రిక్ టన్నుల ఎరువులు జిల్లా వ్యాప్తంగా అందుబాటులో ఉన్నాయన్నారు. ఎరువులను ప్రాథమిక సహకార సంఘాలు అగ్రో రైతుసేవా కేంద్రాలు డిసిఎంఎస్ కేంద్రాలు మరియు ప్రైవేటు దుకాణాల ద్వారా రైతులకు అందుబాటులోఉన్నాయని తెలిపారు. అందరు డీలర్లు తప్పనిసరిగా లైసెన్సును కలిగి ఉండాలని ఎరువుల నియంత్రణ చట్టం 1985 నియమ నిబంధనలు పాటిస్తూ, పిఓఎస్ మిషన్ ద్వారా మాత్రమే అమ్మకాలు జరపాలని వివరించారు. ప్రతి రైతు దగ్గర నుండి ఆధార్‌కార్డు వివరాలను సేకరించి మాత్రమే ఎరువుల విక్రయాలు జరపాలని ఆదేశించారు, అదేవిధంగా వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ క్షేత్రస్థాయిలో రైతులకు ఎరువుల కొరత లేకుండా అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి అధికారులు పాల్గొన్నారు.



విజయం సాధించిన ఆంజనేయులను అభినందిస్తున్న కార్మికులు

## కార్మిక సంఘం ఎన్నికల్లో కెపిఎస్ విజయం

**సదాశివపేట, మే 28, (ప్రభాతవార్త):** పట్టణ శివారులోని ఎంఆర్ఎఫ్ కర్మాగారంలో బుధవారం జరిగిన కార్మిక సంఘం ఎన్నికల్లో కెపిఎస్ అభ్యర్థి ఘన విజయం సాధించారు. ఎన్నికల్లో కార్మికులు కెపిఎస్ అభ్యర్థి కొత్తగొల్ల చంద్రశేఖర్ పులి గుర్తుకు 584 మంది కార్మికులు, చుక్క గుర్తుకు 445 మంది కార్మికులు, బిఎంఎస్‌కు 382 మంది కార్మికుఉ, బి ప్రకాష్‌కు 164 మంది కార్మికులు తమ మద్దతు తెలుపుతూ తమ ఓటు వేశారు. కొత్తగొల్ల చంద్రశేఖర్ విజయం సాధించడంతో కర్మాగారంలో కార్మికులు సంబరాలు చేసుకున్నారు. కెపిఎస్‌కు 9 కార్మిక సంఘం యూనియన్‌లు మద్దుతు పలికాయి.

## గోవులను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు : ఎస్ఐ

**సిర్గాపూర్, మే 28, (ప్రభాతవార్త):** బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని గోవులను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ వెంకట్‌రెడ్డి హెచ్చరించారు. అక్రమంగా గోవులను తరలించే వాహనాలను సీజ్ చేయడంతో పాటు సదరు వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామన్నారు. అనుమతులు లేకుండా ఎలాంటి ఆధారాలు లేకుండా గోవులను తరలిస్తున్నట్లు గుర్తిస్తే పోలీసు ఠాణాకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ వెంకట్‌రెడ్డి వివరించారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు : ఏవో

**నాగల్‌గిద్ద, మే 28, (ప్రభాతవార్త):** రైతులకు నాసిరకం విత్తనాలు, ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ చారి హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రమైన నాగల్‌గిద్దలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీలర్ల లైసెన్సులు, రిజిష్టార్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌చారి మాట్లాడుతూ విత్తనాలు, ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే రైతులకు అమ్మాలని, అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ సాయిలు, డీలర్లు ఉమేష పాటిల్, దత్తు, జనార్ధన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## 30న సదాశివపేటలో ఉచిత వైద్య శిబిరం

**సదాశివపేట, మే 28, (ప్రభాతవార్త):** ఈ నెల 30వ తేదీన సదాశివపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని రవీంద్ర మోడల్ హైస్కూల్‌లో డాక్టర్ శివకుమార్, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ కిశోర్ సమక్షంలో ఉచిత క్యాన్సర్, హృదయ సంబంధిత వ్యాధులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు రోటరీ క్లబ్ అధ్యక్షులు ఓదెల ప్రభు గుప్త పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్యశిబిరాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రోటరీయన్ శరత్‌చంద్ర గవర్నర్ టిఎస్ ఐఐసి చైర్మన్ తూర్పు నిర్మలజగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎమ్మెల్యే చింత ప్రభాకర్, రాజశేఖర్ తదితరులు హాజరవుతున్నారన్నారు.కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రధానకార్యదర్శి అశోక్‌కుమార్ బుస్స, డైరెక్టర్ వేణుగోపాల్,చీల మల్లన్న, వినోద్, రజిని, ప్రవీణ్, రాచన్న, లక్ష్మణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

**పటాన్‌చెరు, మే 28, (ప్రభాతవార్త):** నేడు(గురువారం) దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీ 33/11కేవి సబ్ స్టేషన్ లో మరమత్తుల కారణంగా బొంతపల్లి మరియు దోమడు ఇండస్ట్రియల్ ఫీడర్ల పై ఉన్న పరిశ్రమలు అన్నారం ప్రకృతి నివాస్‌లకు నల్లవల్లి, సోలక్‌పల్లి, శివనగర్ సబ్‌స్టేషన్‌లో మరమతుల కారణంగా ఆయా గ్రామాలకు, బొంతపల్లి 33 కెవి సర్వీస్‌లకు గురువారం ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని గుమ్మడిదల ఏడిఈ దుర్గాప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు వారితో పాటు బొంతపల్లి జిన్నారం ఏఈలు రవీందర్,వెంకటేశ్వర్లు ఉన్నారు వినియోగ దారులు పారిశ్రామిక వేత్తలు సహకరించాలని వారు కోరారు.

## నేడు జీలుగ విత్తనాల పంపిణీ

**సిర్గాపూర్, మే 28, (ప్రభాతవార్త):** ఈ నెల 29వ తారీఖు నుంచి రైతులకు జీలుగ విత్తనాలు పంపిణి చేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి హరి కృష్ణ తెలిపారు. సబ్సిడీపై రైతులకు జీలుగ విత్తనాలు అందచేస్తామన్నారు. 30 కిలోల జీలుగ బస్తాను 2137.50 రూపాయలకు అందచేస్తామన్నారు. రైతులు తమ పట్టాపాసుపుస్తకం, ఆధార్‌కార్డు జిరాక్సులతో బొక్కస్గావ్ సొసైటీ కార్యాలయంలో పర్మిట్‌లు అందుకుని విత్తనాలు అందుకోవాలని మండల రైతులకు ఏఓ హరికృష్ణ సూచించారు.

## ఆటగాళ్లలో క్రీడాస్ఫూర్తి నెలకొనాలి

**మునిపల్లి, మే 28(ప్రభాతవార్త):** ఆటగాళ్లలో క్రీడాస్ఫూర్తి నెలకొనాలని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, బిఆర్ఎస్ నాయకలు, డిక్కి సౌత్ ఇండియా ఉపాధ్యక్షులు చంటి రాహుల్‌కిరణ్ అన్నారు. మునిపల్లి మండలం పెద్దగోప్లారంలో నెల రోజులుగా జరుగుతున్న కెసిఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా బుధేరా టీం విజేతగా నిలిచింది. బుధవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో బుధేరా, పెద్దగోప్లారం టీంలు తలపడగా బుధేరా విజయం సాధించింది. బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మంతూరి శశికుమార్ విన్నర్ టీంకు రూ. 50 వేలు, రన్నర్ టీంకు రూ.30 వేల నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలు పోటీలు అంటేనే ఒకరు గెలుపు, ఒకరు ఓటమి అని క్రీడాకారుల మధ్య ఫ్రెండ్లీ వాతావరణం కలిగి వుండాలన్నారు.ఓటమి చెందిన వారు ఓటమిని స్ఫూర్తిగా తీసుకుని మళ్లీ నిర్వహించే పోటీలో గెలవడానికి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. క్రీడాకారుల మధ్య క్రీడా స్ఫూర్తి నెలకొనాలన్నారు. క్రీడలు మానసిక,శారీరక ఉల్లాసానికి దోహదపడుతాయన్నారు. కెసిఆర్ హయంలో క్రీడలకు పెద్ద పీట వేశారన్నారు. పెద్దగోప్లారంలో కెసిఆర్ కప్ టోర్నమెంట్‌ను పండుగ వాతావరణం నిర్వహించిన నిర్వాహకులకు ఆయన అభినందించారు. అనంతరం విజేతకు కప్‌ను అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి శైలజా,బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శశికుమార్,మాజీ సర్పంచులు కీర్తికుమారీ,కర్చర్ల రమేష్, శ్రీనివాస్, శంకర్, బిఆర్ఎస్ నాయకులు కార్తిక్, హఫీజ్, విఠల్, పవన్‌రెడ్డి, పాండు, నేతి చిన్నఅంజన్న, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**చిన్నశంకరంపేట, మే 28, (ప్రభాతవార్త):** నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయఅధికారి ఎల్.ప్రవీణ్, ఎస్ఐ నారాయణ గౌడ్ అన్నారు. బుధవారం చిన్నశంకరంపేటలోని ఎరువుల దుకాణంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరువుల దుకాణాలలో ఉన్న విత్తనాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీలర్లు అందరూ నాణ్యమైన విత్తనాలను అమ్మాలని ఎక్కడైనా నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డీలర్ లైసెన్స్ లేకుండా విత్తనాలు అమ్మకూడదని రసీదు తప్పనిసరిగా రైతులకు ఇవ్వాలని తెలిపారు. వారి వెంట వ్యవసాయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## 4 బోరు బావులు సీజ్

**రామచంద్రాపురం, మే 28, (ప్రభాతవార్త):** చట్టవిరుద్ధంగా వాటర్ ట్యాంకర్‌ల ద్వార నీటిని సరఫరా చేస్తున్న 4 బోరు బావులను సీజ్ చేసినట్లు భూగర్భ జలశాఖ ఉప సంచాలకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్ 504,396లలో అక్రమంగా నీటిని తరలించే బోరు బావులను బుధవారం తహసీల్దార్, మండల భూగర్భ జల శాఖ అధికారులులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం తనిఖీ చేసి సీజ్‌చేశామన్నారు.జిల్లాలో అక్రమ భూగర్భ జల రవాణా చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## రూ. 60 లక్షలతో అదనపు తరగతి గదులు

### ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరు, మే 28, (ప్రభాతవార్త):** తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ముత్తంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 60 లక్షలతో నాలుగు అదనపు తరగతి గదులు నిర్మించబోతున్నట్లు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం ముత్తంగి గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల ఆవరణలో గల గదులు శిథిలావస్థకు చేరుకోవడంలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు గతంలో తమ దృష్టికి తీసుకొచ్చారని ఆయన తెలిపారు. అమెరికాకు చెందిన మెద్వాన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు 60 లక్షలతో తరగతి గదులు నిర్మించేందుకు ముందుకు వచ్చారని ఆయన తెలిపారు. రాబోయే కొద్దిరోజుల్లో పనులు ప్రారంభించి.. తరగతి గదులను అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. గదుల నిర్మాణానికి ముందుకు వచ్చిన స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఉపేందర్, మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు నాయక్. స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి నరసింహారావు, మేరాజ్ ఖాన్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బివిఆర్ఐటిలో ఉచిత ఔట్‌రీచ్ శిక్షణ

**నర్సాపూర్ మే 28, ప్రభాతవార్త**

నర్సాపూర్‌లోని బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 27 నుండి జూన్ 1 వరకు ఈఈఈ విభాగం, ఐఈఈఈ ఆధ్వర్యంలో ఎస్‌బి, పిఈఎస్ సొసైటీ సహకారంతో ఉచిత ఔట్రిచ్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్‌దుబే తెలిపారు. ఈ సందర్భంగా ఈ ఈ ఈ హెచ్ ఓడి డాక్టర్ రాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఆయనను అభినందించారు. శిక్షణలో ఐటిఐ, డిగ్రీ విద్యార్థుల కోసం నిర్వహిస్తున్నామని తెలిపారు. అర్హతగల విద్యార్థులు ఔట్రిచ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్ దుబే, ఈఈఈహెచ్ఓడి నాయుడు అన్నారు. ఔట్రిచ్ శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు.

## సేవా కార్యక్రమాల్లో లైన్స్ క్లబ్ ముందంజ...

**రామాయంపేట, మే 28, (ప్రభాతవార్త :** సేవా కార్యక్రమాల్లో లైన్స్ క్లబ్ ముందంజలో ఉందని ఆ క్లబ్ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ దేమె యాదగిరి అన్నారు. బుధవారం ఉదయం 9 గంటలకు వినాయక ఫంక్షన్ హాల్‌లో రామాయంపేట లయన్స్ క్లబ్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షుడు దేమే యాదగిరి సమక్షంలో జరిగింది. ఇందులో భాగంగా 2025-26వ సంవత్సరానికిగాను నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ నూతన సభ్యులను చేర్చుకోవటం, సభ్యత్వ ఫీజును వసూలు చేసి రాష్ట్రస్థాయిలో క్లబ్‌కు మంచి పేరు తీసుకురావడానికి కృషి చేయాలని యాదగిరి కోరారు.కార్యదర్శి లక్ష్మణ్‌యాదవ్, కోశాధికారి వంగరి కైలాష్ మాట్లాడుతూ ఈ సంవత్సరము క్లబ్ తరఫున సేవా కార్యక్రమాలు విరివిగాచేసి ముందంజలో ఉందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, నూతన కార్యవర్గం జీడి తిరుపతి, జిపి స్వామి దారం, సభ్యులు దారం రమేష్, అతిథులు దామోదర్‌రావు గురువయ్య, భరత్ మొదలగు వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫంక్షన్ హాల్ ఆవరణ యందు పండ్ల మొక్కలు నాటడం కార్యక్రమం జరిగింది.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**గుమ్మడిదల మే 28(ప్రభాతవార్త) :** కానుకుంట, గుమ్మడిదలలో బుధవారం అన్నదాతలకు పలు అంశాలపై అవగాహన తీసుకురావడమే లక్ష్యంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులతో కలిసి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్త డా. ఎం. పల్లవి మాట్లాడుతూ పంటల మార్పిడి తప్పనిసరిగా అలవర్చుకోవాలని, తరచూ ఒకే పంట సాగు చేయడంతో దిగుబడి తగ్గుతుందన్నారు. అలాగే తక్కువ యూరియా వాడటం వల్ల కలిగె లాభాలు, సేంద్రియ ఎరువుల వాడకం భూసార పరీక్షల ఉపయోగం, విత్తన కొనుగోలులో చేపట్టాల్సిన జాగ్రత్తలు, వరి పంట సాగులో తీసుకోవలసిన మెలకువలు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై వివరించారు. మండల వ్యవసాయ అధికారి డి. శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులు వ్యవసాయ విస్తరణ అధికారి దగ్గర రిజిస్ట్రేషన్ చేయించుకుని ఫార్మర్ ఐడిపొందాలన్నారు. డా. స్రవంతి మాట్లాడుతూ పశువులలో వచ్చే వ్యాధులు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, ఎన్.విష్ణువర్ధన్‌రెడ్డి(పిఎసిఎస్ చైర్మన్), సదానందరెడ్డి (రైతు సంఘం అధ్యక్షుడు), వ్యవసాయ విస్తరణ అధికారి జి.నికిత, రైతులు, వ్యవసాయ విద్యార్థులు పాల్గొన్నారు.

**న్యామతాబాద్‌లో...**

**న్యాల్‌కల్, మే 28, (ప్రభాతవార్త):** మండల పరిధిలోని న్యామతాబాద్ గ్రామంలో బుధవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యాక్రమంలో భాగంగా రైతులకు పంటల సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధిలోని బసంత్‌పూర్ గ్రామంలోని వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త ఫాతిమా రైతులకు పంటల సాగుపై యాజమాన్య పద్దతులపై అవగాహన కల్పించారు. గ్రామంలో రైతులు ప్రధానంగా చెరుకు, పత్తి, కూరగాయలు, పండ్ల తోటలను సాగుచేస్తూ ఉంటారని, పంటలకు ఆశించే తెగుళ్లు, చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. కార్యక్రమంలో ఏఈఓ సాయిలు, మాధవి, రైతులు కొత్తపల్లి శ్రీకాంత్‌రెడ్డి, అప్పారావుపాటిల్, పాండూపాటిల్, సతీష్ పాల్గొన్నారు.

## 113వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష

**గుమ్మడిదల మే 28(ప్రభాతవార్త) :** గుమ్మడిదల మండలం నల్లవల్లి ప్యారానగర్‌లో ఏర్పాటుచేస్తున్న డంపింగ్‌యార్డ్(ఎంఎస్‌డబ్ల్యూ)కు వ్యతిరేకంగా జరుగుతున్న రిలే నిరాహార దీక్ష 113వ రోజుకు చేరింది.నల్లవల్లి గ్రామంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న ప్రజలు, ఉద్యమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. వారు మాట్లాడుతూ గుమ్మడిదల మున్సిపాలిటీ తో పాటు తొమ్మిది గ్రామాల ప్రజలు భారీ ఎత్తున ప్రభుత్వానికి కనువిప్పు జరిగే వరకు ఉద్యమం తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. అక్కడ అసలు భూమి లేదని ఎలాంటి సర్వే నబర్ కూడా లేకుండా కేవలం మిగులు భూమి అని చూపిస్తూ ఓ ప్రైవేట్ సంస్థకు కట్టబెట్టడం సరైన పద్దతి కాదని ధ్వజమెత్తారు. అడవిని నాశనం చేసే హక్కు ఎవరు ఇచ్చారు అంటూ ప్రభుత్వంపై తీవ్ర మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ జేఏసీ నాయకులు గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

**గుమ్మడిదల మే 28(ప్రభాతవార్త) :** నేడు(గురువారం) 29.05.2025 రోజున దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీ 33/11కేవి సబ్ స్టేషన్ లో మరమత్తుల కారణంగా బొంతపల్లి,దోమడుగు ఇండస్ట్రియల్ ఫీడర్ల పై ఉన్న పరిశ్రమలు అన్నారం, ప్రకృతి నివాస్, నల్లవల్లి ,సోలక్ పల్లి,శివనగర్ సబ్ స్టేషన్ లో మరమత్తుల కారణంగా ఆయా గ్రామాలకు బొంతపల్లి 33 కెవి సర్వీస్ లకు కూడా గురువారం ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 02.00 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని గుమ్మడిదల ఏ.డి.ఈ దుర్గా ప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. ఇందుకుగాను వినియోగ దారులు పారిశ్రామిక వేత్తలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొంతపల్లి జిన్నారం ఏ.ఈ . లు రవీందర్,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**రామాయంపేట, మే 28, (ప్రభాతవార్త :** రామయంపేట్ మండలం రాయిలాపూర్ గ్రామానికి చెందిన మల్లిగారి దేవయ్య మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకుడు గట్టు ప్రశాంత్ మృతుడి కుటుంబానికి రూ. 4000 ఆర్థిక సాయం చేశారు. ఆర్థిక సాయం చేసినందుకు గట్టు ప్రశాంత్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మల్లిగారి సంజీవ్, రమేష్, ఆనంద్, సుధాకర్, శేరిపల్లి బూదయ్య, కొంతలపల్లి రాజు, గట్టు రాజు, తిరుపతి, కుటుంబ సభ్యులు ఆయనతో ఉన్నారు.

## కంగ్టిలో ఎరువుల దుకాణాన్ని ఎస్ఐ తనిఖీ

**కంగ్టి, మే 28, (ప్రభాతవార్త):** మండల కేంద్రంలో కొనసాగుతున్న ఎరువుల దుకాణాలను బుధవారం పోలీసులు తనిఖీ చేశారు. ఎస్ఐ దుర్గారెడ్డి, ఎఎస్ఐ కేవయ్య, వ్యవసాయ విస్తీర్ణ అధికారులతో కలిసి దుకాణాలను పరిశీలించి ప్రిన్సిపల్ సర్టిఫికెట్లను తనిఖీ చేశారు. సందర్భంగా ఎస్ఐ దుర్గారెడ్డి మాట్లాడుతూ డీలర్లు తెలంగాణకు సంబంధించిన విత్తనాలు, ఎరువులను విక్రయించాలన్నారు. దుకాణాలో కొనుగోలు చేసిన రైతులకు విధిగా బిల్లులు అందచేయాలని ఆదేశించారు. ఎంఆర్‌పి ధరలకే సరుకులకు విక్రయించాలని, అధిక ధరలకు, నాసిరకం విత్తనాలు విక్రయిస్తే పిడి యాక్ట్ నమోదు చేస్తామని డీలర్లకు హెచ్చరించారు.

## జనుము విత్తనాల పంపిణీ

**న్యాల్‌కల్, మే 28, (ప్రభాతవార్త):** మండల కేంద్రతోపాటు హద్నూర్ గ్రామంలో బుధవారం రైతులకు జనుము విత్తనాలను సబ్సిడీపై అధికారులు, సొసైటీ చైర్మన్లు అందచేశారు. మండలానికి 129.6 క్వింటాళ్ల జనుము విత్తనాలు సరఫరా అయిన విషయం పాఠకులకు విధితమే. న్యాల్‌కల్‌లోని డీసీఎంఎస్‌లో, హద్నూర్‌లో సొసైటీ కార్యాలయంలో రైతులకు జనుము విత్తనాలు అందచేశారు. ఆయాకార్యక్రమాల్లో మండల వ్యవసాయ అధికారి అభినాష్ వర్మ, న్యాల్‌కల్, హద్నూర్ సొసైటీ చైర్మన్లు మడపతి సిద్ది లింగయ్యస్వామి, ఎక్కెల్లి జగనాథ్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## గోవుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

**పెద్దశంకరంపేట్, మే 28, (ప్రభాతవార్త :** గోవుల సంరక్షణ కోసం పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని బిజెపి మాజీ మండల అధ్యక్షులు కోణం విఠల్, మండల అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్ బుధవారం పోలీస్‌స్టేషన్‌లో ట్రైనీ ఎస్ఐ అరవింద్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ జిల్లాలో గోవులను అక్రమంగా కబేలాలకు తరలించి నిర్దాక్షిణ్యంగా వధిస్తున్నారని పేర్కొన్నారు. గోవులతోపాటు ఆరోగ్యకరంగా ఉన్న ఎద్దులు. దున్నలు. గేదలు లేగ దూడలను సైతం అనుమతులు లేకుండా అక్రమంగా రవాణా చేస్తూ వధిస్తున్నారని.. గోవుల అక్రమ రవాణాపై పోలీసులు ప్రత్యేక నిఘాబెట్టి చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో బిజేవైఎం మండల అధ్యక్షుడు బుగుడాల కృష్ణ.. నాయకులు ఎర్ర శ్రీహరి.. రవీందర్. సుభాష్ మహేష్ .అంజయ్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..



పోలీసులకు వినతి పత్రం అందించిన బిజెపి నాయకులు

# ధాన్యం మొత్తం కొంటాం.. ఆందోళన వద్దు

### -31 కేంద్రాల్లో లక్షా 77వేల 360 క్వింటాళ్ల ధాన్యం కొన్నాం.. ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ ఇన్‌చార్జి మేనేజర్ ఆంజనేయులు

**చౌటకూరు, మే 28, (ప్రభాతవార్త):** సంగారెడ్డి జిల్లాలో జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) ఆధ్వర్యంలో 31 కేంద్రాల్లో 1 లక్ష 77 వేల 360 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశామని డీసీఎంఎస్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి బిజినెస్ మేనేజర్ ఆంజనేయులు అన్నారు.బుధవారం చౌటకూరులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆంజనేయులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ యాసంగి సీజన్‌కు సంబంధించి 3081 మంది రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలు చేశామన్నారు. అకాల వర్షాలతో తడిని వరి ధాన్యం, రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని రైతులు అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు. రైతులకు టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచామని, ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి నిర్లక్ష్యం లేదన్నారు. గత ఏడాది 3లక్షలకు పైగా ధాన్యాన్ని కొనగులు చేశామని, ఈ సారి పంట దిగుబడులు అంతగా లేవన్నారు. జిల్లాలో నిర్వహిస్తున్న 31 కేంద్రాలలో కొనుగోళ్లు పూర్తి కావస్తున్నాయన్నారు. కాంటా చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు పంపేందుకు లారీల కొరత తీవ్రంగా ఉందని, జిల్లా ఉన్నతాధికారులను సంప్రదించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. చౌటకూరులో మరో 4 లారీలకు సరిపోను ధాన్యం బస్తాలు ఉన్నాయని వివరించారు.



కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆంజనేయులు